నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | సెప్టెంబర్ 26, 2024 | www.navatelangana.com

విద్యార్థుల హాజరు శాతం పెంచాలి

• జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవికుమార్

నవతెలంగాణ-కోటగిరి

కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను జిల్లా ఇంటర్మీడియట్ అధికారి టి రవికుమార్ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. అధ్యాపకుల ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచాలని, విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల సమస్యలను ప్రిన్సిపాల్ పాష ఇంటర్మీడియట్ అధికార దృష్టికి తీసుకువచ్చారు. కళాశాలలో ఉత్తీర్ణత శాతాన్ని వివరించారు.


రికార్డులు తనిఖీ చేస్తున్న డీఐఈవో

పేకాట ఆడుతున్న మహిళల అరెస్ట్

నవతెలంగాణ-కంఠేశ్వర్

పేకాట ఆడుతున్న మహిళలు పోలీసులకు చిక్కారు. ఇప్పటి వరకు వందల మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేయగా తొలిసారి పేకాట ఆడుతున్న మహిళలను అరెస్టు చేశారు. నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తెలిపిన వివరాల ప్రకారం.. నగరంలోని ఒకటో టౌన్ పరిధిలో గల సరస్వతి నగర్‌లోని నీలోఫర్ ఆస్రత్రి నాలుగో అంతస్థులో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు ఒకటో టౌన్ పోలీసులు బుధవారం రాత్రి రైడ్ చేశారు. గోదాదేవీ ఆధ్వర్యంలో పేకాట ఆడుతున్న గుమ్మల సౌందర్య, ధర్మగడ్డ లత, కళావతి, రాచకొండ గంగలు పేకాట ఆడుతుండగా పట్టుకున్నారు. వారు డబ్బులు పెట్టి పేకాట ఆడుతున్నారని, వారి వద్ద నుంచి రూ.15,100నగదు, సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. వారిపై కేసు నమోదు చేసినట్లు కమిషనర్ తెలిపారు. పట్టుబడిన మహిళా మణులంతా ప్రముఖ వైద్యుల సతీమణులని తెలిసింది.

బాత్రూం, వంటగదిని శుభ్రం చేయరా..?

• అపరిశుభ్రతపై సబ్ కలెక్టర్ కిరణ్మయి అసహనం

నవతెలంగాణ-పిట్లం


వంటగదిని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ కిరణ్మయి

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపూలే బాలికల గురుకుల పాఠశాల అద్దె భవన వంటగది, బాత్రూంల అశుభ్రతపై డివిజనల్ సబ్ కలెక్టర్ కిరణ్మయి అసహనం వ్యక్తం చేశారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల గురుకుల పాఠశాల, ప్రభుత్వ కమ్యూనిటీ హెల్త్ సెంటర్, జెడ్పిహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల, అంగన్వాడీ సెంటర్, జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భముగా మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాల వంటగది, బాత్రూంలు పరిశీలించారు. అవి అశుభ్రతతో నెలకొనగా క్లీన్ చేస్తారా? లేదా అని తాత్కాలిక ప్రిన్సిపాల్ గులామ్ రబ్బానీని అడిగి తెలుసుకు న్నారు. వీక్లీ వన్ టైం లో శుభ్రం చేయాలని ఆయనకు ఆదేశించారు. ప్రస్తుతం దసరా సెలవులు వస్తున్నందున రూమ్‌లలో సామాగ్రిని ఆరుబయట పెట్టి వంటగదితో పాటు, బాత్ రూమ్, తరగతి గదులను శుభ్రం చేయించాలన్నారు. అనంతరం విద్యార్థినీలతో మాట్లాడుతూ ఆడపిల్లలు దేనికి భయపడకుండా ధైర్యంగా చదివి భవిష్యత్తులో మంచి క్యాంపస్ కాలేజీలలో సీటు సంపాదిస్తే లైఫ్ సెటిల్ అవుతదని అన్నారు. భవన పరిసరాలను పరిశీలించారు. కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల పాఠశాలలో పై అంతస్తులకు నీటి సౌకర్యం అంతంత మాత్రమే ఉండడం తో అట్టి పైపులైను మరమ్మతులు నిర్వహించి విద్యార్థినిలకు సౌకర్యం కలిగించాలని అధికారులకు ఆదేశించారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో మధ్యాహ్నం నుండి డాక్టర్లు లేకపోవడంతో రోగులు నానావస్థలు పడుతున్నారని సబ్ కలెక్టర్ కిరణ్ మయి కి ఫిర్యాదు చేయడంతో స్పందించిన ఆమె అటెండెన్స్ , పలు రిజిస్టర్లు తనిఖీ చేసి ఉద్యోగ రిజిస్టర్ లను పరిశీలించి గైర్హాజర్ అయినవారి వివరాలు సేకరించారు. ఆసుపత్రిలో బాత్రూంల సమస్య నెలకొనడంతో రోగులు నానాఅవస్థల పడుతున్నారని ప్రజలు విన్నవించడంతో స్పందించిన ఆమె మాట్లాడుతూ నూతన ఆసుపత్రి భవన నిర్మాణం పూర్తయ్యేసరికి ఒక సంవత్సరం కాలం పట్టవచ్చునని ప్రస్తుతం తాత్కాలిక బాత్రూం లను తక్షణమే ఏర్పాటు చేయాలని స్థానిక అధికారులకు ఆదేశించారు. తహసీల్దార్ వేణుగోపాల్ స్పందిస్తూ పంచాయతీరాజ్ ఏఈ , పలు ఏఈలతో సంప్రదించి ఎస్టిమేషన్ రిపోర్ట్ అందజేస్తామని అన్నారు. బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో మీ ప్రణాళిక ఏమిటని ప్రశ్నించడంతో విద్యార్థులు డాక్టర్ , లాయర్ , పోలీస్ , ఇంజనీర్ , టీచర్ పలు శాఖల అధికారుల మౌనతామన డంతో విద్యార్థుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్ , ఎంఈఓ దేవి సింగ్ , ఎంపీ ఓ యాదగిరి , ఉపాధిహామీ ఏపీవో శివకుమార్ , ఐకెపి ఏపి యం శిరీష , ఆర్ ఐ శీతల్ , ఐసిడిఎస్ సూపర్వైజర్ రేణుక , పంచాయతీ సెక్రెటరీ యాదగిరి , పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలి

• మున్సిపల్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు రాజనర్సు డిమాండ్
• కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికుల ధర్నా

నవతెలంగాణ-కామారెడ్డి


కలెక్టరేట్‌కు ర్యాలీగా తరలివస్తున్న మున్సిపల్ కార్మికులు, సీఐటీయూ నాయకులు

మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) జిల్లా అధ్యక్షుడు రాజనర్సు డిమాండ్ చేశారు. మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం మున్సిపల్ కార్మికులు ధర్నా కార్యక్రమం నిర్వహించి కార్యాలయ ఏవోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజానర్సు మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా మున్సిపల్‌లో కార్మికులకు పిఎఫ్ 26 నెలలుగా జమ కావడం లేదన్నారు. వారి జీతాలలో నుండి కట్ అవుతున్నా.. కార్మికుల ఖాతాల్లో జమ కావడం లేదని అన్నారు. ప్రతినెల 5వ తారీఖు లోపు వేతనాలు చెల్లించాలని, 26 నెలల ఈపీఎఫ్ డబ్బులు ఈపీఎఫ్ ఖాతాలో జమ చెయ్యక పోవడం దీనికి నైతిక బాధ్యత కమిషర్ వహించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించబోయే రెండవ పిఆర్సి లో కనీస వేతనం 26 వేలుగా నిర్ణయించాలని, ప్రస్తుతం పనిచేస్తున్న కాంటాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కన్వీనర్ చంద్రశేఖర్, శానిటేషన్ జిల్లా నాయకులు మహబూబ్, వాటర్ వర్స్ అధ్యక్షులు ప్రభాకర్, ప్రభు, నాయకులు జీవనా, శివరాజ్యయ్య, భూలక్ష్మి, సుజాత, బుధవ్వ, సువర్ణ, నడిపిన నర్సవ్వ, బాలమణి, జ్యోతి, కందర రాజమని, బాన్సువాడ మున్సిపల్ నుండి రాజు, సాయిలు, సుమారు 300 మంది కార్మికులకు పాల్గొన్నారు.

నిర్మాణానికి అనుమతిలేదు

• ఓపెనింగ్‌కు మాత్రం పర్మిషన్ • వస్త్ర షాపింగ్‌మాల్‌ను వెంటాడుతున్న వివాదాలు



నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

నగరంలోని వస్త్ర షాపింగ్‌మాల్ ఓపెనింగ్‌పై వివాదాలు వెంటాడుతున్నాయి. ఓ వైపు నిర్మాణానికి అనుమతి లేదని, సెట్‌బ్యాక్ కాలేకపోవడంతో మున్సిపల్ నుంచి పర్మిషన్ ఇవ్వలేదు. విద్యుత్‌శాఖ సైతం మున్సిపల్ నుంచి పర్మిషన్ ఉంటేనే విద్యుత్ కనెక్షన్ ఇస్తామని కరెంట్ ఇవ్వలేదు. ఇన్ని వివాదాల మధ్య నేడు(గురువారం) ప్రముఖ సినీ నటీతో ప్రారంభించుకునేందుకు సిద్ధమవ్వగా.. అందుకు పోలీస్ శాఖ నుంచి అనుమతి ఇవ్వడం గమనార్హం. ఒక వైపు ట్రాఫిక్‌కు ఇబ్బందులు అవుతున్నాయని రోడ్డుమీద వాహనాలు పార్కింగ్ చేయొద్దని ఓ స్వీట్ షాప్ ముందు నో పార్కింగ్ బోర్డు ఏర్పాటు చేసిన పోలీసులు.. అదే లైన్‌లో పెద్ద షాపింగ్ మాల్ సెట్‌బ్యాక్ కాకుండా నిర్మించడంతో అక్కడ అలాంటి సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నా.. అనుమతివ్వడం గమనార్హం.

కొర్రీలు లేకుండా రుణమాఫీ, పెట్టుబడి సాయం అందజేయాలి

• 30న రైతులతో కలిసి పెద్దఎత్తున ఆందోళన : అఖిలపక్షం


మాట్లాడుతున్న నాయకులు

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలో అఖిలపక్షం నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నికల కంటే ముందు వరంగల్ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే రైతులకు ఏకకాలం లో 2 లక్షల ఋణ మాఫీ చేస్తాం, 15 వేలు ఎకరాకు రైతు పెట్టుబడి సాయం కింద ఆర్థిక సహాయం చేస్తాం అని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వారు ఇచ్చిన హామీలు తుంగలో తొక్కిందని ఆరోపించారు. రుణమాఫీలో కొర్రీలు పెట్టి కేవలం రాష్ట్ర వ్యాప్తంగా 30 శాతం మందికి మాత్రమే రుణమాఫీ చేయడం సిగ్గుచేటు వెంటనే ఎటువంటి షరతులు లేకుండా లేకుండా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. యాసంగి రబి సీజన్ల పెట్టుబడి సాయం వెంటనే రైతుల ఖాతాలలో వేయాలని డిమాండ్ చేస్తూ 30న ఉదయం 10 గంటలకు గాంధారి మండల కేంద్రంలో భారీధర్నాకు పిలుపునిచ్చారు. కాబట్టి గాంధారి మండలంలోని రైతు సోదరులు పెద్ద ఎత్తున వచ్చి ధర్నా ను విజయవంతం చేయాలని అఖిలపక్ష నాయకులు కోరారు ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు పాల్గొన్నారు.

ప్రేమ పేరుతో మైనర్‌ను వేధించిన వ్యక్తి రిమాండ్

నవతెలంగాణ-కంఠేశ్వర్

ప్రేమ పేరుతో ఒక మైనర్ బాలికను వేధించిన వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు నగర సిఐ నరహరి బుధవారం తెలిపారు. నిజామాబాద నగరంలోని మూడవ పోలీస్ స్టేషన్ పరిధిలో బాలికను సునీల్ అనే వ్యక్తి ప్రేమ పేరుతో వేధించాడని తెలిపారు. బాధిత బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ నరహరి తెలియజేశారు.

ఆరుగాలం శ్రమించే రైతన్నకు
రుణమాఫీ విషయంలో అండగా నిలవాలి

• బ్యాంకు అధికారులతో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు

నవతెలంగాణ-మద్నూర్(జుక్కల్)

కాలాలను సైతం లెక్కచేయకుండా ఆరుగాలం పాటు శ్రమించే రైతన్నకు రుణమాఫీ విషయంలో అండగా నిలవాలని బ్యాంక్ అధికారులకు జుక్కల్ ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావు సూచించారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రుణమాఫీపై రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించారు. రుణమాఫీ గురించి బ్యాంకుకు వచ్చే ప్రతి రైతుకు పూర్తి వివరాలు ఇచ్చి వారికి సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. రైతుల ఆధార్ కార్డులలో, ఖాతాల్లో దొర్లిన తప్పులను సవరించి అర్హులైన ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ జరిగేలా చూడాలని కోరారు. ఇది ప్రజా ప్రభుత్వమని, రైతు సంక్షేమం కోరే ప్రభుత్వమని చెప్పారు. అందుకే ఇచ్చిన మాట ప్రకారం ఏక కాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసి రైతుల పట్ల తమ చిత్తశుద్ధి నిరూపించుకున్నామని తెలిపారు. సాంకేతిక సమస్యల వల్ల రుణమాఫీ కాక ఇబ్బందులు పడుతున్న రైతులకు రుణమాఫీ చేయడానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో జుక్కల్ నియోజకవర్గం లోని వివిధ మండలాల కోఆపరేటివ్ బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

ఎమ్మెల్యేకు సన్మానం

ఎమ్మెల్యే తోటా లక్ష్మి కాంతారావుకు మద్నూర్ మండలంలోని కొడిచెర గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ కుటుంబీ కులు సంజయ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రతి కార్యకర్తకు అండగా నిలుస్తూ ఎలాంటి సమస్య వచ్చినా పరిష్కారానికి సహకరిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సన్మాన కార్యక్రమంలో ఆ గ్రామ మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

నిందితుడిపై ఫోక్సో చట్టం కింద కేసు

• పాఠశాల ఫర్నిచర్ ధ్వంసం, పోలీసులపై దాడి చేసిన వారిని వదిలిపెట్టబోం
• జిల్లా ఎస్పీ సింధు శర్మ

నవతెలంగాణ-కామారెడ్డి


వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ సింధుశర్మ

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జీవదాన్ పాఠశాలలో యూకేజీ చదువుతున్న ఆరు సంవత్సరాల చిన్నారిపై అసభ్యకరంగా ప్రవర్తించాడని పట్టణ పోలీస్ స్టేషన్లో ఈనెల 23 నా ఫిర్యాదు రావడంతో నిందితునిపై ఫోక్సో కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్ కు తరలించామని జిల్లా ఎస్పీ సింధు శర్మ అన్నారు. బుధవారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ జీవదాన్ పాఠశాలలో మంగళవారం జరిగిన ఘటనలో పాఠశాల ఫర్నిచర్ ధ్వంసం, పోలీసులపై దాడులకు పాల్పడిన వారిని వదిలిపెట్టది లేదని ఆమె అన్నారు. ఈ కేసును డిఎస్పి స్థాయి అధికారితో విచారణ చేస్తున్నామన్నారు. ఈ కేసులో శాస్త్రీయ పద్ధతిలో విచారణ జరిపి చార్జి సీట్ దాఖలు చేయనున్నట్టు తెలిపారు. నిందితుని హిస్టరీ ఓపెన్ చేస్తామని, జీవదాన్ పాఠశాలలో జరిగిన ఆందోళనలో నలుగురు పోలీసులకు గాయాలయ్యాయి అన్నారు. ఏఆర్ కానిస్టేబుల్ కాలు విరిగిందని, వయోలెన్స్ సృష్టించిన వారిని సిసి ఫుటేజ్ ద్వారా గుర్తించి వయోలేట్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇప్పటికే కొందరిని గుర్తించి జాబితా తయారు చేశామని, వారిలో దాడులకు పాల్పడిన వారిని గుర్తిస్తామన్నారు. చిన్నారి ఆరోగ్యం పై సోషల్ మీడియాలో వదంతులు సృష్టించిన వారిపై కేసు నమోదు చేశామన్నారు. ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే వదంతులను నమ్మవద్దని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ నరసింహారెడ్డి, డిఎస్పీలు పాల్గొన్నారు.

ప్రధాన కూడలిలో పోలీస్ పికెటింగ్...

జీవదాన్ పాఠశాలలో జరిగిన ఆందోళనలను పోలీస్ శాఖ సీరియస్‌గా తీసుకొంది. పాఠశాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి జీవదాన్ పాఠశాల పాటు ప్రధాన కూడలిలో పోలీస్ పే కటింగ్ ఏర్పాటు చేశారు. జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్ల సిబ్బందిని బందోబస్తు పాల్గొన్నారు. పోలీసులు పాఠశాలలో అల్లాహ్ ను సృష్టచిన వారిని గుర్తించ పనిలో పడ్డారు అందులో భాగంగా పలువురిని విచారిస్తున్నారు.

ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్


కలెక్టరేట్ ఏవోకు వినతిపత్రం అందజేస్తున్న సీఐటీయూ నాయకులు, కార్మికులు

నవతెలంగాణ-కంఠేశ్వర్

కలెక్టరేట్ కార్యాలయంలో ఔట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని కలెక్టరేట్‌లో ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని అదనపు కలెక్టర్‌కి వినతి పత్రం అందజేశారు. అదనపు కలెక్టర్ సానుకూలంగా సమస్యలను పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నూర్జహాన్ మాట్లాడుతూ.. జిల్లా కలెక్టరేట్‌లో శానిటేషన్ నిర్వహణ కోసం ఏజెన్సీ ద్వారా ఔట్‌సోర్సింగ్ పద్దతిలో పని చేయించు కోవడానికి నియమించుకున్న కార్మికులకు గత 2 సంవత్సరాలుగా చట్ట ప్రకారం కనీస వేతనాలు చెల్లించడంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. అదేవిధంగా కార్యికులకు పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయడం లేదని అన్నారు. కార్మికులకు గుర్తింపు కార్డు ఇవ్వాలని, కనీస వేతనం అమలు చేసి పీఎఫ్, ఈఎస్ఐ అమలు చేయడంతో పాటు వారాంతపు సెలవులు, పండగ సెలవులు అమలు చేయాలని, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అలకానంద, నవనీత, లక్ష్మి పద్మ, రమా, హేమా, సవిత, నర్సమ్మ మీనా, ఆశ బాయి, తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాల ఫెస్ట్ వేడుకలు ప్రారంభం

• కాలేజీఫెస్ట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



ఫెస్ట్‌లో స్టాళ్లను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాల 11వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. బుధవారం నుంచి వేడుకలు ఐదు రోజుల పాటు జరిగే వేడుకలకు ఈ సంవత్సరం ఎలీగ్జర్ 24 ఫెస్ట్ గా నామకరణం చేశారు. మొదటి రోజు ప్రారంభోత్సవ వేడుకలకు మాజీ మంత్రి, బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా టీజర్‌ను లాంచ్ చేసి మెడికల్ స్టాళ్ళను ప్రారంభించారు. ఐదు రోజుల పాటు జరిగే వేడుకలకు సంబంధించిన టీషర్టులను కూడా ఆవిష్కరించారు. మెడికల్ కళాశాల స్థాపన కోసం ఆనాడు మంత్రిగా పని చేసిన సుదర్శన్ రెడ్డిని మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.శివప్రసాద్,సూపరింటెండెంట్ ప్రతిమారాజ్ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్లు నాగమోహన్, జలగం తిరుపతి, కళాశాల సూపరింటెండెంట్ పెద్దోళ్ళ నాగరాజ్ తదితరులున్నారు.



లోగో ఉన్న టీషర్ట్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే, వైద్యాధికారులు

టీయూలో 2014లో నియామకం పొందిన
అధ్యాపకులకు పదోన్నతులు కల్పించాలి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

తెలంగాణ యూనివర్సిటీ 2014లో నియామకం పొందిన అధ్యాపకులకు తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ అభిప్రాయం మేరకు రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులను అమలు పరుస్తూ పదోన్నతులు కల్పించాలని తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. బుధవారం తెలంగాణ యూనివర్సిటీలో జరిగిన జనరల్ బాడీ సమావేశానికి తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఏ పున్నయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి డాక్టర్ మోహన్ బాబు మాట్లాడుతూ.. గతంలో ఈసీ నిర్ణయం మేరకు తెలంగాణ రాష్ట్ర అడ్వకేట్ జనరల్ నుంచి న్యాయసలహా తీసుకోవాలని నిర్ణయించారని అన్నారు. రాష్ట్ర అడ్వకేట్ జనరల్ నివేదిక అందిందని, వెంటనే ప్రక్రియను త్వరితగతిన ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కోశాధికారి డాక్టర్ నాగరాజు అడికే మాట్లాడుతూ ఐదు మాసాల క్రితం పదోన్నతులు కలిపించాలని అడ్వకేట్ జనరల్ యూనివర్సిటీకి తన నివేదిక ద్వారా తెలిపినప్పటికి, పలుమార్లు డిమాండ్ చేసినప్పటికీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం వల్ల పలువురు అధ్యాపకులు రాష్ట్ర హైకోర్టును సంప్రదించారని తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర హైకోర్టు ఇంటీరిమ్ డైరెక్షన్ ఇస్తూ పదోన్నతులను కల్పించాలని యూనివర్సిటీకి ఉత్తర్వులను జారీ చేసిందని గుర్తు చేశారు. యూనివర్సిటి అధికారులు పదోన్నతుల ప్రక్రియను రెండు వారాల్లో పూర్తి చేయాలని అన్నారు. లేకుంటే కోర్టు దిక్కరణ నేరం కింద రిజిస్ట్రార్‌ను వ్యక్తిగతంగా కోర్టుకు హాజరుకు రావాలని హైకోర్టు ఆదేశించిందని వివరించారు.ప్రక్రియ ప్రారంభం కాకపోవడం వల్ల ఈనెల 20న కోర్టుకు హాజరైన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం యాదగిరి ఇందుకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వానికి తెలియపరిచానని ప్రభుత్వ ఉత్తర్వులు అందిన వెంటనే ప్రక్రియను మొదలు పెడతానని కోర్టులో చెప్పినప్పటికీ నేటికీ ప్రారంభించకపోవడం శోచనీయమని పేర్కొన్నారు. హైకోర్టు ఉత్తర్వులను వెంటనే అమలుచేసి పదోన్నతులు కల్పించాలని తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ జనరల్ బాడీ తీర్మానించారు. లేదంటే ఆందోళనలు కొనసాగిస్తామని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డాక్టర్ ఎంఎం యాదగిరికి డిమాండ్ పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ టీచర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, డాక్టర్ మావురపు సత్యనారాయణ రెడ్డి, డాక్టర్ రాజేశ్వరి, కార్యదర్శులు డాక్టర్ బాలకిషన్ , డాక్టర్ నీలిమా, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు, డాక్టర్ జమీల్ అహ్మద్, డాక్టర్ పాత నాగరాజు, డాక్టర్ ప్రసన్నలక్ష్మి, డాక్టర్ శిరీషాల లతోపాటు ప్రొఫెసర్ కనకయ్య, ప్రొఫెసర్ విద్యావర్ధిని, డాక్టర్ వాసం చంద్రశేఖర్ డాక్టర్ లలిత, డాక్టర్ హరిత, డాక్టర్ ప్రతిజ్ఞ, డాక్టర్ కవితాతోరన్, డాక్టర్ ధరావత్ నాగరాజ్, డాక్టరు అంజయ్య, డాక్టర్ స్వప్న, డాక్టర్ పార్వతి, డాక్టర్ మహేందర్, డాక్టర్ లక్ష్మణ చక్రవర్తి, డాక్టర్ రమణాచారి, డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ ఎల్లోసా తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన చిరుద్యోగికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-బోధన్

బోధన్ మండలంలోని విద్యా వనరుల కేంద్రంలో పనిచేస్తున్న చిరుద్యోగి మెసెంజర్ అయిన ఇమామ్ గత నెల సమగ్ర శిక్ష ఉద్యోగులు నిజామాబాద్‌లో నిర్వహించిన రిలే నిరాహార దీక్షకు వెళ్తున్న సందర్భంలో బోధన్ వద్ద ప్రమాదానికి గురయ్యారు. దాంతో కాలికి గాయమై, ఇన్ఫెక్షన్ సోకి షుగర్ లెవెల్ ఎక్కువ హైదరాబాద్‌లో చికిత్స పొందారు. 25 రోజుల తర్వాత బాధితుడు ఇమామ్ ఇంటికి చేరుకున్నారు. తదుపరి చికిత్స నిమిత్తం ఇమాం ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా ఉండడంతో ఆయనను చికిత్స కోసం ఆదుకోవాలనే సంకల్పంతో కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశంలో ఉపాధ్యాయులు రూ. 21వేలు విరాళంగా సేకరించి ఇమామ్ ను పరామర్శించి ఆ డబ్బులు అందించారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ విజయ్, సాంస్కృతిక కార్యదర్శి బాబు, బోధన్ డివిజన్ అధ్యక్షులు యూసఫ్ అలీ పాల్గొన్నారు

మార్కెట్ కమిటీ చైర్మన్‌కు సన్మానం

నవతెలంగాణ-డిచ్‌పల్లి


చైర్మన్‌ను సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన ముప్పగంగా రెడ్డిని బుధవారం ఇందల్ వాయి సహకార సొసైటీ చైర్మన్ చింతల పల్లి గోవర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోత్కురి నవీన్ గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ రూరల్ అధ్యక్షులు సంతోష్ రెడ్డి, మాజీ సహకార సొసైటీ చైర్మన్ మొచ్చ గోపాల్‌తో కలిసి పుల బోకే, శాలువాతో ఘనంగా సన్మానించారు. ముప్ప గంగా రెడ్డి హయాంలో మార్కెట్ కమిటీ అబివృద్ధి చెందుతుందని వారు అశాభావం వ్యక్తం చేశారు. ఇందల్ వాయి మండలంలో మార్కెట్ కమిటీ ద్వారా అభివృద్ధి చేస్తారనే నమ్మకం ఉందని వారన్నారు.

మార్చ్ ఫాస్ట్ యూనిఫామ్స్ వితరణ



విద్యార్థులకు యూనిఫాంలు అందజేసిన గడ్డం మహేందర్

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండలంలోని చౌట్ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రేయాన్స్ కాలేజ్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ గ్రామానికి చెందిన గడ్డం మహేందర్ రూ.35 వేల విలువైన మార్చ్ ఫాస్ట్ యూనిఫామ్స్ వితరణ చేశారు. ఈనెల 26, 27, 28 తేదీల్లో మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగే మండల అంతర్ పాఠశాలల క్రీడల్లో మార్చ్ ఫాస్ట్‌లో పాల్గొనే విద్యార్థుల కోసం ఆయన యూనిఫామ్స్ అందజేశారు. మార్చ్ ఫాస్ట్ యూనిఫామ్స్ ను బుధవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు అందజేశారు. ఆయనకు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారి ఆంధ్రయ్యకృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా రేయాన్స్ కాలేజ్ ఆఫ్ హెూటల్ మేనేజ్మెంట్ డైరెక్టర్, ప్రిన్సిపాల్ గడ్డం మహేందర్ మాట్లాడుతూ మండల క్రీడల్లో రాణించడం ద్వారా గ్రామానికి పేరు ప్రతిష్టలు తేవాలన్నారు. అనంతరం పాఠశాల తరపున దాత మహేందర్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ కమల, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ నాగేష్, ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అధికారులకు సన్మానం


విద్యుత్ అధికారులకు సన్మానిస్తున్న మీటర్ రీడింగ్ కార్మికులు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని విద్యుత్ రెవెన్యూ కార్యాలయంలో బుధవారం విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికుల ఆధ్వర్యంలో అధికారులను ఘనంగా సన్మానించారు. అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ ఇటీవల బదిలీపై వెళ్లిన రాజేంద్రప్రసాద్‌కు విద్యుత్ మీటర్ రీడింగ్ కార్మికులు శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. అలాగే ఆయన స్థానంలో వచ్చిన నూతన అసిస్టెంట్ అకౌంట్ ఆఫీసర్ మోహన్ ను మీటర్ రీడింగ్ కార్మికులు శాలువా, మెమోంటోతో ఘనంగా సన్మానించారు. గత ఆరు సంవత్సరాలుగా ఏఏఓగా విధులు నిర్వహించి మీటర్ రీడింగ్ కార్మికులకు సహాయ సహకారాలు అందించినందుకు వారు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెఏఓలు సంజీవ్, పొషెట్టి, ప్రకాష్, హరీష్, సూపర్వైజర్ శ్రావణ్, రీడింగ్ కార్మికులు గంగాధర్, రఫీ, యూసుఫ్, శేఖర్, అజయ్, రాజశేఖర్, వాజిద్, ఇనాయత్, రేవంత్, సాయి, సోను తదితరులు పాల్గొన్నారు.

విరాళ దాతకు ఘన సన్మానం


విరాళ దాతను సన్మానిస్తున్న గ్రామస్తులు

నవతెలంగాణ-ముప్కాల్

మండల కేంద్రంలో నిర్మితమౌతున్న ఇండోర్ స్టేడియం కోసం మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం నర్సారెడ్డి తనవంతు సాయంగా రూ.51 వేల రూపాయలను బుధవారం క్రీడా నిర్మాణ భాద్యులకు అందజేశారు. ఈ సందర్భంగా విరాళ దాత బద్దం నర్సారెడ్డిని నిర్మాణ భాద్యులు, పలువురు క్రీడాకారులు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. అనంతరం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ఇండోర్ స్టేడియం నిర్మాణం కోసం ప్రముఖులు, వ్యాపారవేత్తలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగస్తులు నునుగొండ అంజయ్య, టి.సాయన్న మోతే గంగారెడ్డి, గద్దల గంగారాం, సంజీవ్, ప్రవీణ్, నవీన్, దినేష్, హరీష్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు..

సాలూర ఎంఈఓకు సన్మానం


ఎంఈఓను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

నవతెలంగాణ-బోధన్

సాలూర మండల నూతన ఎంఈఓ గా నియమితులైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం రాజి మంజూషను బుధవారం పాఠశాలలో ఉపాధ్యాయులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయ కుమార్, సాయిలు, అరుణ్ కుమార్, విట్టల్ కాంబ్లే, స్వామి, సంతోష్ యాదవ్, రాజ్ కుమార్, అబ్బయ్య, సుధారాణి, శోభారాణి, విజయ లక్ష్మి, జోత్స్న, అంజని, వనజ, సీఆర్పీ స్వర్ణలత, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వీఆర్ఏల వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వండి

- **తహసీల్దార్‌కు వినతి**

నవతెలంగాణ-డిచ్‌పల్లి/ జక్రాన్‌పల్లి/ ఏర్గట్ల



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న వీఆర్ఏలు

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2023 జులై 24న విడుదల చేసిన జీఓ నెం. 81, 85 ప్రకారం 61 ఏండ్లు పైబడిన విఆర్ ఏల వారసులకు త్వరితగతిన నియామక ఉత్తర్వులు అందజేసే విధంగా చూడాలని కోరుతూ బుధవారం తహసిల్దార్ వెంకట్రావుకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏలు మాట్లాడుతూ.. గత ప్రభుత్వం 3797మంది 61 ఏళ్ల పైబడిన వారి వారసులకు ఉద్యోగ నియామకం కోసం జీవోలు జారిచేసిందని వివరించారు. గత 10 నుండి 12 ఏండ్లులుగా 61 సంవత్సరాలు దాటిన వీఆర్ఏలు ఉన్నత విద్యార్హతలు కలిగి ప్రభుత్వం చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడానికి ఎంతో కృషి చేస్తున్నామని తెలిపారు. జీఓ వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు 61 ఏండ్లు పైబడిన వీఆర్ఎలు 265మంది మృత్యువాత పడ్డారని, 25 మంది వారసులు కూడా మృతి చెందినట్లు పేర్కొన్నారు. ఇందల్‌వాయి మండలంలో 14మందిలో నలుగురు మృతి చెందగా మిగిలిన 10 మంది ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నామని తెలిపారు. విన్నపాన్ని మన్నించి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ అధికారి మోహన్, విఆర్ఏలు రావూజి బాల్ గంగాధర్, ఎరుగు బాల గంగాధర్, గోద కిషన్, లోకని బాల నారాయణ, బైరి రాము, నిరాడి గంగాధర్, తలారి సాయిలు, సున్నం గంగారాం, సుంకరి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: గత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో ఎమ్మెస్ నెంబర్ 81, 85 ప్రకారం 3797 మంది 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏల వారసులకు త్వరితగతిన నియామక ఉత్తర్వులు ఇప్పించాలని తహసీల్దార్ కిరణ్‌కు విఆర్ఏలు వినతిపత్రం అందజేశారు. ఇప్పటివరకు 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏలు రాష్ట్రంలో 265 మంది మరణించారని, 25 మంది వారసులు కూడా మరణించారన్నారు. కార్యక్రమంలో వీఆర్ఏల మండల అధ్యక్షుడు తలారి లక్ష్మణ్, మధు, శంకర్, అనంతరావు, చంద్రశేఖర్, నరేందర్, రాములు, రజిత తదితరులు పాల్గొన్నారు.

ఏర్గట్ల: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీఓ నంబర్ 81,85 ప్రకారం రాష్ట్రంలో పనిచేస్తున్న 61 సంవత్సరాల వయస్సుపై బడిన వీఆర్ఏ ల వారసులకు వెంటనే నియామక ఉత్తర్వులు జారీ చేయాలని మండలానికి చెందిన వీఆర్ఏలు బుధవారం తహసీల్దార్ శ్రీలతకు వినతిపత్రం అందించారు. గత ప్రభుత్వం రాష్ట్రంలో పనిచేస్తున్న 3797 మంది వీఆర్ఎలకు కారుణ్య నియామకాల జీఓ జారీచేసిందని అన్నారు. జీవో వచ్చినప్పటి నుండి చాలా మంది వీఆర్ఏలు మరణించారని తెలిపారు. ఇకనైనా ప్రభుత్వం విఆర్ఏల వారసులకు నియామక ఉత్తర్వులను ఇప్పించి తమ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

వరిలో చీడపీడలు గుర్తిస్తే నివారణ సులభం

- **జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్**

నవతెలంగాణ-బాల్కొండ/ రెంజల్


పంటపొలాలను పరిశీలిస్తున్న అధికారులు

రైతులు మేలైన యాజమాన్య పద్ధతులు పాటించడం వల్ల అద్భుతమైన పంట దిగుబడులను సాధించవచ్చని జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్ తెలిపారు. బుధవారం మండల వ్యవసాయ అధికారి లావణ్య ,వ్యవసాయ విస్తరణ అధికారిని నిహారికతో కలిసి బాల్కొండ మండల పరిధిలోని బోదేపల్లి లో పంట క్షేత్రాలను పరిశీలించారు. రైతులు పంటలను ప్రతిరోజు పరిశీలిస్తూ ఉండాలనీ, ప్రస్తుతం నెలకొన్న వాతావరణ పరిస్థితుల వల్ల వరిలో బ్యాక్టీరియా ఆకు ఎండు తెగులు, అగ్గి తెగులు, సుడిదోమ ఉధృతి ఎక్కువగా అయినట్లు తెలిపారు. జిల్లావ్యాప్తంగా వ్యవసాయ శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు కలిసి మండలాల వారీగా పంట పొలాలను పరిశీలిస్తున్నారన్నారు. ఆయా మండలాల్లో ఎక్కువగా వస్తున్న చీడపీడల యాజమాన్యంపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్టు వివరించారు. మండలంలో ప్రస్తుతం వరిలో బాక్టీరియా ఆకు ఎండు తెగులు, అగ్గి తెగులు, సుడిదోమ తదితర చీడపీడలను గమనించినట్టుగా తెలిపారు. పంటలకు సోకే తెగుళ్లను కానీ, చీడ పీడలను కానీ వాటి తొలిదశలోనే గుర్తించడం వల్ల పటిష్టమైన నివారణ చర్యలు తీసుకోవడానికి వీలుంటుంది అని అన్నారు. డీఏవో వెంట మండల వ్యవసాయ అధికారి లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారి నిహారిక రైతులు ఉన్నారు.

రెంజల్: మండలంలోని నీల గ్రామ శివారులో వరి పంట పొలాలను వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయిలు బుధవారం పరిశీలించారు. వరి పంటకు బ్యాక్టీరియా ఆకు రెండు తెగులు కనిపిస్తుందని, ఇట్టి తెగులును సోకిన రైతులు కాపర్ ఆక్సీ క్లోరై, రెండు గ్రాములు, ప్లాంటోమైసిన్ 0.4, గ్రాములు, లేదా అగ్రి మైసిన్ నాలుగు గ్రాములు మిశ్రమాన్ని లీటర్ నీటిలో కలిపి పిచికారి చేసినట్లయితే తెగులును నివారించవచ్చు అన్నారు. వాతావరణంలో మార్పుల వల్ల నే ఈ తెగుల వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని తెలిపారు. వీటిని గమనించి వారానికి రెండు సార్లు పిచికారి చేసినట్లయితే కంట్రోల్ అవుతుందన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి, రైతులు శ్యామ్, ఎమ్మెల్ రాజు, అక్తర్, రైతులు పాల్గొన్నారు.

బాలికల పాఠశాలలో దంత పరీక్షలు

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ నవనాథపురం ఆధ్వర్యంలో బుధవారం విద్యార్థులకు దంత పరీక్షలు నిర్వహించారు. పట్టణానికి చెందిన దత్త సాయి దంత వైద్యులు నవీన్, నిఖితలు దంత పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు చెరుకు పృథ్వీరాజ్ మాట్లాడుతూ విద్యార్థులు వైద్యులు చెప్పిన సూచనలు సలహాలు పాటించాలని సూచించారు. వైద్యులను సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్బు కార్యదర్శి సంతోష్,, సభ్యులు విజయ్, ఆనంద్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

నవతెలంగాణ-పర్ని(చందూర్)

స్వచ్ఛత హి సేవలో భాగంగా మోస్రా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చందూర్ పంచాయతీ పరిధిలో గల 5 గ్రామాలకు చెందిన పంచాయతీ సిబ్బందికి (ఎంపీడబ్ల్యూఎస్) కు ఉచిత ఆరోగ్య వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందుల పంపిణీ చేసినారు. సీజనల్ వ్యాధులకు గురి కాకుండా జాగ్రతలు తీసుకోవాలని సిబ్బందికి వైద్యులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నీలావతి, ఎంపీవో, పంచాయతీ సెక్రటరీ మెడికల్ ఆఫీసర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పరామర్శ

నవతెలంగాణ-ఆర్మూర్

పట్టణానికి చెందిన స్వాతంత్ర సమరయోధులు ఏలేటి శ్యామ్ సుందర్ రెడ్డి ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా ఆయన సతీమణి, కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి పరామర్శించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

రిటైర్డ్ పోలీసును హత్య చేసిన వ్యక్తికి జీవిత ఖైదు

నవతెలంగాణ-కంఠేశ్వర్

చిన్న భూవివాదంలో రిటైర్డ్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌ను హత్యచేసిన కేసు రుజువు కావడంతో బోని చెట్టి గంగమల్లుకు జీవిత కారాగార శిక్ష విధిస్తు నిజామాబాద్ సెషన్స్ జడ్జి సునీత కుంచాల బుధవారం తీర్పు వెలువరించారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ మాదస్తు రాజారెడ్డి తెలిపిన వివరాలు.. నిజామాబాద్ రూరల్ మండలంలోని ఖానాపూర్ గ్రామంలోని రిటైర్డ్ హెడ్ కానిస్టేబుల్ కొక్కొండ రామ్ ప్రసాద్, బోనిచెట్టి గంగమల్లు ఇల్లు ఎదురెదురుగా ఉంటాయి. రెండు ఇండ్ల మధ్య ఎనిమిది పీట్ల రోడ్డు ఉంటుంది. గంగమల్లు కు చెందిన మేకలు, గొర్రెలు ఆ దారి నుండి రాకపోకలు సాగిస్తుండేవి. రామ్ ప్రసాద్ కుటుంబీకులు ఇంటి ముందు తమ మోటారు వాహనాలను నిలుపుతుండేవారు. రోడ్డు చిన్నగా ఉండి మేకలు, గొర్రెలు, వాహనాల నిలుపుదల మూలంగా ఇద్దరి మధ్య తరచుగా గొడవలు జరిగేవి. ఈ విషయం దీర్ఘకాలిక శత్రుత్వంగా మారిపోయింది. 25 ఫిబ్రవరి 2022న చుట్టాల పెళ్లికి వెళ్లిన రామ్ ప్రసాద్ తిరిగి సాయంత్రం ఇంటికి బైక్ పైన చేరుకునే సమయంలో ఖానాపూర్ గ్రామ బైపాస్ రోడ్డు దగ్గర ఎదురుపడ్డ గంగమల్లు మధ్య తిరిగి మాటమాట పెరిగింది. రామ్ ప్రసాద్‌ను చంపివేస్తే శాశ్వత పరిష్కారం దొరుకుతుందని భావించిన గంగమల్లు తన కొట్టంలోని కట్టే తీసుకువచ్చి బైక్ పైన ఉన్న అతని తలపై బలంగా కొట్టాడు. కింద పడిన వీడకుండా మళ్ళీ కట్టెతో పలుమార్లు కొట్టడంతో తల పగిలి మెదడు బయటికి వచ్చి రాం ప్రసాద్ అక్కడికక్కడే మరణించాడని నిజామాబాద్ సౌత్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జగడం నరేష్ నేర విచారణ పూర్తి చేసి కోర్టులో అభియోగ పత్రం దాఖలు చేశారు. అభియోగ పత్రం ఆధారంగా నేర న్యాయ విచారణ చేసి సాక్షుల వాంగ్మూలాలు నమోదు చేసిన సెషన్స్ కోర్టు, ఇతర వస్తుగత సాక్ష్యాలను ధృవీకరించుకుని గంగమల్లు ఉద్దేశపూర్వకంగా రామ్ ప్రసాద్ ను హత్య చేసినట్లు రుజువైనట్లు ప్రకటిస్తూ జీవిత కారాగార శిక్ష తో పాటు రెండు వేల రూపాయల జరిమాన విధిస్తు సెషన్స్ జడ్జి సునీత తీర్పు చెప్పారు. జరిమానా కట్టని ఎడల అదనంగా ఆరు నెలల జైలుశిక్ష అనుభవించాలని తమ తీర్పులో పేర్కొన్నారు.

మహిళా శక్తి కార్యక్రమాలు వినియోగించుకోవాలి

నవతెలంగాణ-జక్రాన్ పల్లి

మహిళ శక్తి కార్యక్రమాలు వినియోగించుకోవాలని ఏపీఎం రవీందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో మండల సమైక్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీయం రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి మహిళ మైనా శక్తి కార్యక్రమాలను వినియోగించుకోవాలని, బ్యాంకు రుణాలను స్త్రీనిధి రుణాలను ఆదాయాభివృద్ధి కార్యక్రమాలకు వాడుకుని అభివృద్ధి చెందాలన్నారు. గ్రామ సంఘాలు ప్రతినెలా ఆర్థిక లావాదేవీలు వసూలు చేస్తూ లాభాల బాటలో నడిపించాలని సూచించారు. కార్యక్రమంలో మండల మహిళా సమైక్య ప్రతినిధులు అన్ని గ్రామాల నుంచి వచ్చిన గ్రామ సంఘాల అధ్యక్షులు కమ్యూనిటీ కోఆర్డినేటర్లు మండల సమైక్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇవ్వాలి

నవతెలంగాణ-ఆర్మూర్

పిల్లలకు తప్పకుండా వ్యాధి నిరోధక టీకాలు అందే విధంగా చూడాలని, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గిరిబాబు సూచించారు. శిశువులకు జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని ఫతేపూర్ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి శిశువుకు వ్యాధి నిరోధక టీకాలు అందే విధంగా ముందస్తుగా డ్యూ లిస్టు తయారు చేసుకుని ఉంచుకోవాలన్నారు. రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధులపట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకునే విధంగా ప్రజలకు సూచించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్త విజయ ఆశా కార్యకర్తలు, గర్భిణులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

కందకుర్తి గోదావరి ఘాట్ వద్ద గుర్తుతెలియని యువకుని శవం లభ్యం

నవతెలంగాణ-రెంజల్

మండలంలోని కందకుర్తి గోదావరి త్రివేణి సంగమం ఘాట్ వద్ద గుర్తు తెలియని 25 నుంచి 30 సంవత్సరాల వయసు కలిగిన యువకుడి శవం లభ్యమైనదని ఎస్ఐ ఈ. సాయన్న తెలిపారు. చామన ఛాయ రంగు కలిగి బ్రౌన్ రంగు టీ షర్ట్, నీలిరంగు ప్యాంటు ధరించి ఉన్నాడని ఆయన పేర్కొన్నారు. బుధవారం కందకుర్తి పుష్కర ఘాటు వద్ద శవం కనిపించిందన్నారు. టీ షర్ట్ పైన శంకర్ ఇంజనీరింగ్ కంపెనీ నిజామాబాద్ అని రాసి ఉందని ఆయన తెలిపారు. శవాన్ని బోధన్ ఏరియా ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించామని ఆయన పేర్కొన్నారు.

ఉత్తమ అంగన్‌వాడీ టీచర్‌కు ప్రశంసా పత్రం

నవతెలంగాణ-ఆర్మూర్

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో మండలంలోని గోవింద్ పేట్ గ్రామ అంగన్వాడీ టీచర్‌గా విధులు నిర్వహిస్తున్న గోలి కరుణ జ్యోతి పోషణ అభియాన్ పోషణ మాసంలో పిల్లలకు గర్భవతులు, బాలింతలకు పౌష్టిక ఆహారం అందించడంలో అంగన్వాడీ సెంటర్ నిర్వహణలో సేవలు అందించినందుకు ప్రభుత్వం గుర్తించి ఉత్తమ అంగన్వాడి టీచర్‌గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా బుధవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి రసూల్ బి చేతుల మీదుగా ప్రశంశాపత్రం అందుకున్నారు. కార్యక్రమంలో సిడిపివోలు ఎసిడిపివోలు సూపర్వైజర్లు వెంకటరమణమ్మ, నలిని, సమత, రమ, మాధవి, నీరజ, రమాదేవి, అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నవతెలంగాణ-జక్రాన్‌పల్లి


ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న సంఘం సభ్యులు

జక్రాన్‌పల్లి మండల మ్యాక్స్ మహిళా సంఘ సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డిని కలిసి మ్యాక్స్ బిల్డింగ్ కోసం 10 లక్షల రూపా యలు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి తొందర్లోనే ఆ యొక్క నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మ్యాక్స్ సభ్యులందరూ ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మ్యాక్స్ మండల కార్యవర్గ సభ్యులు ఎల్లవ్వ, సాయమ్మ, బుచ్చమ్మ అన్ని గ్రామాల మాక్స్ అధ్యక్షులు, మ్యాక్స్ మేనేజర్ సమీన, జక్రాన్‌పలి మాజీ సర్పంచ్ కటిపల్లి నర్సారెడ్డి, మండల యూత్ మాజీ అధ్యక్షులు సొప్పరి వినోద్, మ్యాక్స్ సభ్యులు, పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

- **ప్రేమను నిరాకరించిందని ఘటన**

నవతెలంగాణ-డిచ్‌పల్లి

ప్రేమించిన యువతి నిరాకరించిందని మనస్థాపం చేందిన ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇందల్‌వాయి పోలీస్ స్టేషన్ పరిధిలోని సంస్థాన్ సిర్నాపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్‌హెచ్ఓ మనోజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇందల్‌వాయి మండలంలోని సంస్థాన్ సిర్నాపల్లి గ్రామానికి చెందిన హెున్నజి పేట్ అజాయ్(21) హెూటల్ మేనేజ్మెంట్ కోర్సు పూర్తి చేసుకున్నాడు. ఈ క్రమంలో పలు ఇంటర్వ్యూలలో కూడా పాల్గొన్నారు. ఈ క్రమంలో గత కొన్ని రోజులుగా ఓ యువతిని ప్రేమించాడు. దాంతో అ యువతి ప్రేమకు నిరాకరించిందని తీవ్ర మస్థాపానికి గురై ఈనెల 10న పురుగుల మందు సేవించి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. ఈ విషయం తల్లి దండ్రులకు తెలపకుండ ఫుడ్ పాయిజన్ అవుతుందని తెలిపి ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించుకున్నారు. అయినా ఇన్ని రోజులు గడుస్తున్నా అరోగ్యం నిలకడగా లేదని నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించే క్రమంలో యువకుడి ఫోన్ చూడగా పురుగుల మందు సేవిస్తూ తీసిన వీడియో లభ్యం కావడంతో హుటాహుటిన నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా చికిత్స పొందుతూ అజాయ్ మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ మనోజ్ కుమార్ తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి మర్చురికి తరలించినట్లు వివరించారు. అజాయ్ మృతితో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

పిడిఎస్ బియ్యం పట్టివేత

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అక్రమంగా పిడిఎస్ బియ్యం తరలిస్తున్నరనే సమాచారం మేరకు సివిల్ సప్లై ఎన్‌ఫోర్స్‌మెంట్ టీమ్ ఆధ్వర్యంలో పట్టుకున్నారు. ఎ. మహేష్ కుమార్ యుడిఆర్ఐ (సిఎస్) ఇందల్‌వాయి, జి.వినోద్ డిటి (సిఎస్) ఆర్మూర్ కలిసి గంగారం తండా వద్ద టాటా ఏసిలో తరలిస్తున్న 7.73 క్వింటాళ్ల బియ్యాన్ని పట్టుకున్నారు. వీరిపై 6ఎ కేసును నమోదు చేసి ఇందల్‌వాయి పోలీస్ స్టేషన్‌లో తరలిస్తున్న వాహనాన్ని పోలీసులకు అప్పగించారు. బియ్యాన్ని ఒక రేషన్ దుకాణంలో అప్పజెప్పారు.

ప్రతిఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

- **సిబ్బందితో ప్రతిజ్ఞ**

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని 60 డివిజన్‌లో నివసిస్తున్న ప్రజలు ప్రతి ఒక్కరూ ఇంటి ఆవరణతో పాటు కాలనీలో పరిశుభ్రత పాటించాలని మున్సిపల్ కమిషనర్ మంద మకరంద్ పిలుపునిచ్చారు. బుధవారం నిజామాబాద్ నగర పాలక సంస్థ కార్యాలయంలో సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా నిజామాబాద్ మున్సిపల్ కమిషనర్ మకరంద్ మాట్లాడుతూ.. పరిశుభ్రమైన వాతావరణంతో అనారోగ్యాలు దూరమవుతాయన్నారు. ప్రతి ఒక్కరూ ఇతరులకు కూడా అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ రాజేంద్ర కుమార్, ఆయా విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

అర్ధశతాబ్ద సభను విజయవంతం చేయండి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

అక్టోబర్ 24న ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో జరిగే పిడిఎస్‌యూ అర్ధ శతాబ్ద సభను విజయవంతం చేయాలని పిడి ఎస్‌యూ నాయకులు రవీందర్ యూనివర్సిటీ విద్యార్థులకు పిలుపు నిచ్చారు. పిడీఎస్‌యూ అర్ధ శతాబ్ద సభ పోస్టర్స్‌ను తెలంగాణ యూనివర్సిటీ బాయ్స్ హాస్టల్ ముందు బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పిడిఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ 50 ఏండ్ల కాలంలో విద్యారంగ సమస్యలపైన, శాస్త్రీయ విద్యా సాధనకు, సమ సమాజ స్థాపనకు, విద్య ప్రైవేటీకరణ, కార్పొరేటికరణ కు వ్యతిరేకంగా పిడిఎస్‌యూ విద్యార్థి సంఘం పోరాడుతుందన్నారు. అర్ధ శతాబ్దోత్సవ సభకు యూనివర్సిటీ విద్యార్థులు హాజరై విజయవంతం చేయాలని అన్నారు. కార్యక్రమంలో నాయకులు రాకేష్, పాండు, నిరాజ్, రాము, సాయి, మహేష్, వికాస్, శివ తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలకు చీడపీడలు



నవతెలంగాణ-బీబీపేట్

గ్రామ శివారులో గల వరి పంట పొలాలను క్షేత్రస్థాయి అధికారి మల్యాల రాఘవేంద్ర బుధవారం సందర్శించారు. వాతావరణ మార్పు వల్ల వరి పంటలు బ్యాక్టీరియా, ఆకు ఎండు తెగులు గమనించినట్లు ఆయన తెలియజేశారు రైతులు దీని నివారణకు స్ట్రెప్టోమైసిన్ సల్ఫేట్ 9శాతం-100 గ్రాములు లేదా, వలిడామైసిన్ 3శాతం 1శాతం -500 మిల్లీలీటర్లు ఎకరానికి చొప్పున పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే చాలా చోట్ల ముందుగా నాటిన వరి పంటలు పొట్ట దశలో ఉన్నాయి. ఆఖరి దఫాగా వేసే ఎరువులు వేసే మూడు రోజుల ముందు లేదా వేసిన మూడు రోజుల తర్వాత కార్టప్ హైడ్రో క్లోరైడ్ 75శాతం ఎస్‌జి 200 గ్రాములు, (పికక్సీ (స్ట్రోబిన్‌ంట్రై సైకలజోల్)-400 మందులు పిచికారి చేసినట్లయితే తెల్లకంకి, మెడకాటు రోగాలను వరి పంటలు నివారించవచ్చని తద్వారా వారిలో దిగుబడి పెంచవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

నిందితుడిపై చర్యలు తీసుకోవాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జీవాధాన్ హైస్కూల్లో చదువుతున్న మైనర్ బాలికతో అనుచితంగా ప్రవర్తించిన నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆర్డీవో మన్నే ప్రభాకర్ కు ఎంఐఎం, ఎంఎస్పి నాయకులు బుధవారం వినతిపత్రం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ నాగరాజుపై కేసు నమోదు చేసి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా తక్షణమే చట్ట ప్రకారం కఠినంగా శిక్షించలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అరికట్టాలన్నారు. ఇలాంటి ఘటనలు జరగకుండా తరచూ అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి సమాజంలో మార్పునకు కృషి చేయాలన్నారు. బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ ఎల్లారెడ్డి పట్టణ అధ్యక్షులు అబ్దుల్ రజాక్,ఎంఎస్పీ పార్టీ కామారెడ్డి జిల్లా ఇంచార్జ్ కంతి పద్మారావు,చెర్ల సాయిలు తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతలు స్వీకరించిన ఎంఈవోలు

- అభినందించి సన్మానించిన ఉపాధ్యాయులు

నవతెలంగాణ-విలేకరుల బృందం

పలువురు ప్రధానోపాధ్యాయులను ఇన్‌చార్జి ఎంఈవోలుగా నియమిస్తూ విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసిన విషయం విధితమే. ఈ నేపథ్యంలో బుధవారం పలు చోట్ల వారు బాధ్యతలు స్వీకరించారు. కాగా వారిని ఉపాధ్యాయులు అభినందించిన సన్మానించారు.

నసురుల్లాబాద్ : నసురుల్లాబాద్ మండల విద్యా శాఖ అధికారిగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డి.చందర్ బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. మండల స్థాయి ప్రభుత్వ ఉపాధ్యాయులు, శుభాకాంక్షలు అభినందించారు. నూతన ఎంఈఓ ఆధ్వర్యంలో మండలంలో విద్యాశాఖ పనితీరు మరింత మెరుగుపడుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. పీఆర్టీయూ మండల అధ్యక్షుడు హన్మండ్లు, కార్యదర్శి చందర్ పి ఆర్ టి ఓ నాయకులు రమణ విజయ్ కుమార్ మంచు ప్రవీణ్ పాఠశాల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.

ఎంఈవోకు సన్మానం

పెద్దకొడప్‌గల్ : మండల విద్యాధికారిగా నియమికులైన పి ప్రవీణ్ కుమార్ కాటేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులుకు బుధవారం పీఆర్‌టీయూ మండల కమిటీ తరఫున మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో సన్మానించారు. మండలంలోని ఉన్న పాఠశాలల్లో మౌలిక వసతులు విద్యార్థులకు మెరుగైన విద్య నాణ్యమైన భోజనం ఉపాధ్యాయుల సమయపాలన పై దృష్టి సారించి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ఏ సమస్యలు ఉన్న సకాలంలో పరిష్కరించి విద్యార్థులకు న్యాయం చేకూరుస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యాయులు పి ఆర్ టి యు యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



నసురుల్లాబాద్ : ప్రధానోపాధ్యాడిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ బృందం

బీర్కూర్ ఎంఈఓగా వెంకన్న

నసురుల్లాబాద్ : బీర్కూర్ నూతన మండల విద్యా అధికారిగా ఎంపికైన ఏం వెంకన్న పదవి బాధ్యతలు స్వీకరించారు. బుధవారం బీర్కూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఎన్నికైన మండల విద్యాధికారి ఎం వెంకన్నకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం నాయకులు సన్మానించారు.

పీడీఎస్‌యూ 50 వసంతాల పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-కామారెడ్డి

విప్లవోద్యమాల వేగుచుక్క ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యు) 50 వసంతాల పోస్టర్‌లను కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించినట్టు జిల్లా అధ్యక్షుడు సతీష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 1974 ఉద్యమాల గడ్డ ఉస్మానియా యూనివర్సిటీలో పురుడు పోసుకొని పుట్టిన పిడిఎస్‌యు నేటితో 50 వసంతాలు పూర్తి చేసుంకున్నట్టు తెలిపారు. ఈ 50 ఏళ్లలో విద్య రంగా సమస్యలపై, విద్యార్థుల సమస్యలపై ఎన్నో పోరాటాలు చేసిందని తెలిపారు. ఈ పోరాటంలో ఎంతమంది అమరులయ్యారన్నారు జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర ప్రసాద్, శ్రీపాద, శ్రీహరి, కోలా శంకర్, చేరాలు, రంగవల్లి ఎంతోమంది విద్యార్థులు అమరులయ్యారు. ఈ అమరుల స్ఫూర్తితో నేటి విద్యార్థులు, యువకులు విద్యారంగా సమస్యల పట్ల విద్యార్థుల సమస్యల పట్ల పోరాడాలన్నారు. ప్రగతి శిలా ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం 50 ఎన్ల సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా వ్యాప్తంగా సభలు, సమావేశాలు, సాధస్సులు నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు మోజీ రామ్, నాయకులు ప్రవీణ్, శేఖర్, సురేష్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారానికి రండి

- ఎంపీకి ఆహ్వానం

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్ ప్రమాణ స్వీకారానికి రావాలని కోరుతూ ఎల్లారెడ్డి కాంగ్రెస్ నాయకులు బుధవారం నాడు ఎంపీ సురేష్ షెట్కార్‌కి ఆహ్వాన పత్రిక అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈనెల 27వ తారీఖునాడు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమితులైన మారెడ్డి రజిత వెంకటరామిరెడ్డి ప్రమాణస్వీకారం ఉంటుందని ఈ కార్యక్రమానికి హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ శకావత్ అలి, భిక్కనూర్ కాంగ్రెస్ నాయకులు సంజీవరెడ్డి, పద్మారావు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవి, ఎయిడ్స్ నివారణపై అవగాహన

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం వైఆర్‌జికేర్ లింకు వర్కర్ స్కీం ఆధ్వర్యంలో హెచ్‌ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లింకు వర్కర్ స్కీం ఉమ్మడి జిల్లా డీ ఆర్ పి గర్ధాస్ సుధాకర్ మాట్లాడుతూ హెచ్‌ఐవి, ఎయిడ్స్ సంక్రమణ, నివారణపై వివరించారు. హెచ్‌ఐవి ఎలా వస్తుందనే అంశాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. హెచ్‌ఐవి వచ్చినవారికి ప్రభుత్వం అందిస్తున్న ఏ ఆర్ టీ మందుల గురించి వివరించారు. టీబీ లక్షణాలు, పునరుత్పత్తి వ్యవస్థపై అవగాహన కల్పించారు. విద్యార్థుల నుంచి వచ్చిన సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయి రెడ్డి, ఉపాధ్యాయులు ప్రతాప్ రెడ్డి, బుచ్చిరెడ్డి, రామకృష్ణ, నర్సిరెడ్డి, లింకు వర్కర్ బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట్ మండలంలోని భవానిపేట గ్రామంలో బుధవారం నేలకొరిగిన వరి పంటలను మండల వ్యవసాయ అధికారి అనిల్ కుమార్ పరిశీలించారు. మంగళవారం ఈదురు గాలులు వర్షం కారణంగా వరి పంటలు నేలకొరిగాయి. అక్కడక్కడ నేలకొరకడంతో ఇబ్బందులు ఏముండవని పాలుపోసుకునే దశలో ఉండడంతో ఎలాంటి నష్టం జరగదని తెలిపారు. రైతులు అధైర్య పడవద్దు అన్నారు. ఈయన వెంట రైతులు తదితరులు ఉన్నారు.

షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

నవతెలంగాణ-భిక్కనూర్

రాష్ట్ర ప్రభుత్వం రైతులు తీసుకున్న రుణాలను ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని అంతంపల్లి సొసైటీ చైర్మన్ వెంకట్ రెడ్డి తెలిపారు. బుధవారం సొసైటీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ రైతు భరోసా పథకం కింద ఎకరాకు 15000 రూపాయలు ప్రకటించాలని, ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కు నిధులు విడుదల చేస్తూ ప్రతి రైతు ఖాతాలో జమ చేయాలని కోరుతూ ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, తదితరులు ఉన్నారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల కేంద్రం లోని రైతు వేదిక వద్ద కామారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే వెంకటరమణ రెడ్డి ఆధ్వర్యంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కు లను లబ్ధిదారులకు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తుందని, నిరుపేద కుటుంబంలో ఆడబిడ్డలకు అండగా ఉండేందుకు కల్యాణ లక్ష్మి చెక్కులను అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సంజయ్ రావు, ఆర్ఐ మహేందర్, బీజేపీ నాయకులు భూపాల్ రెడ్డి, మనోజ్ కుమార్, రవీందర్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మద్యానికి డబ్బులు ఇవ్వలేదని ఆత్మహత్య

నవతెలంగాణ-నిజాంసాగర్

తాగడానికి డబ్బు ఇవ్వలేదని క్షణికావేశంలో ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని ఆరేడు గ్రామంలో చోటుచేసుకుంది. ఎస్ఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆరేడు గ్రామానికి చెందిన పల్లి అశోక్(35) మంగళవారం ప్రొద్దున నుంచి తాగుతూ ఉండి రాత్రి కూడా తాగడానికి డబ్బులు భార్యకు అడగగా ఆమె డబ్బులు ఇవ్వకపోవడంతో ఇంట్లో దూలానికి ఉరి వేసుకొని చనిపోయాడని ఎస్ఐ తెలిపారు. అతని భార్య అనిత దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.

బాన్సువాడ నూతన సీఐకి సన్మానం

నవతెలంగాణ-బాన్సువాడ (నసురుల్లాబాద్)

బాన్సువాడ టౌన్ సిఐ గా పదవి బాధ్యత స్వీకరించిన సిఐ అశోక్ కు కాంగ్రెస్ పార్టీ మైనారిటీ పట్టణ కార్యదర్శి ఎండి దావుద్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వీరి వెంట పట్టణ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పీజీ ఫలితాలు విడుదల

నవతెలంగాణ-బిచ్కుంద

తెలంగాణ యూనివర్సిటీ డిచ్‌పల్లిలో పరీక్షల విభాగాధిపతి డాక్టర్ అరుణ చేతుల మీదుగా పీజీ ఫలితాలు విడుదల చేసినట్లు ప్రభుత్వ డిగ్రీ

కళాశాల పరీక్షల విభాగాధిపతి డాక్టర్ వెంకటేశం తెలిపారు. బిచ్కుంద మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల అటానమస్ నందు పీజీ ఎం.ఏ తెలుగు, ఎం.ఏ ఇంగ్లీష్, ఎం. కామ్ కోర్సుల మొదటి సంవత్సరం రెండవ సెమిస్టర్ ఫలితాలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ కె. అశోక్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ సి.ఓ.ఈ వై. సంజీవరెడ్డి, అధ్యాపకులు రఘునాథ్ ఉన్నారు.

టాస్క్‌తో విషయ పరిజ్ఞానం

నవతెలంగాణ-కామారెడ్డి

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని పిజెఆర్ స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో సాఫ్ట్ స్కిల్స్‌పై టాస్క్ ఆధ్వర్యంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్టు కళాశాల చైర్మన్ కే, గురువేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు టాస్క్ ఎంతో ఉపయోగకరమని టాస్కు ద్వారా జ్ఞానం పొందిన విద్యార్థులు వేగంగా, వెంటనే ఉద్యోగాలు పొందుటకు అర్హత సాధిస్తారు అన్నారు. విద్యార్థిని, విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న టాస్క్ శిక్షకురాలు హిమబిందు మాట్లాడుతూ ఈ సాంకేతిక యుగంలో విద్యార్థులకు ఎన్నో ఉపాధి అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగించుటకు సకాలంలో అట్టి ఉద్యోగాలు పొందుటకు తెలంగాణ ప్రభుత్వం నెలకొల్పిన టాస్క్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కె, విజయకుమార్ గౌడ్, వైస్ ప్రిన్సిపల్ కృష్ణ ప్రసాద్, టస్క్ ఇన్చార్జిలు, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

నేడు పుల్కల్‌లో మహాజన సభ

నవతెలంగాణ-బిచ్కుంద

బిచ్కుంద మండలంలోని పుల్కల్ గ్రామంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో అధ్యక్షులు పట్లోళ్ల రామకృష్ణారెడ్డి అధ్యక్షతన నేడు(గురువారం) మహాజన సభ నిర్వహిస్తున్నట్లు కార్యదర్శి సాయి ప్రకాష్ తెలిపారు. ఈ సమావేశంలో సంఘం జమ ఖర్చులు తదితర విషయాలు చర్చించనున్నట్టు తెలిపారు. సంఘం సభ్యులు, రైతులు తప్పక హాజరుకావాలని కోరారు.

లింగంపేట్ ఎంఈవోగా షౌకత్ అలీ

నవతెలంగాణ-లింగంపేట్

లింగంపేట మండల విద్యాశాఖ అధికారిగా బుధవారం సాయంత్రం షౌకత్ అలీ బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసని రామస్వామి బదిలీపై తాడ్వాయి మండలానికి వెళ్లారు. ఆయనకు లింగంపేట ఇంచార్జ్ బాధ్యతలు గత కొన్ని రోజులుగా కొనసాగించారు. కాగా లింగంపేట్ బాలుర జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు షౌకత్ అలీని ఎంఈవోగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఉపాధ్యాయులు సిఆర్పిలు శాలువాలు కప్పి పూలదండ వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు సిద్ధికి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు గంగాధర్ విజయ్ రాజు సంఘ గౌడ్ తదితరులు ఉన్నారు.

మైనర్ బాలికపై లైంగిక దాడి కేసులో

నిందితుడికి జీవిత ఖైదు



ఎస్పీ సిందూశర్మ

- జిల్లా ఎస్పీ సింధుశర్మ ఐపిఎస్

నవతెలంగాణ-కామారెడ్డి

2023 సంవత్సరం దేవన్ పల్లి పోలీసు స్టేషన్ కు సంబంధించిన బాలికపై లైంగిక దాడి పోక్సో చట్టం కేసు లో నిందితుడు అయిన మరిపల్లి బాలకష్ణ (బాలరాజ్) (40)కు జీవిత ఖైది శిక్ష తో పాటు 10 వేల జరిమానా విధించిన కామారెడ్డి మొదటి అదనపు జిల్లా జడ్జి లాల్ సింగ్ శ్రీనివాస్ నాయక్ తీర్పు ఇచ్చినట్లు జిల్లా ఎస్పీ సింధు శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. కామారెడ్డి మండలం రామేశ్వర పల్లి గ్రామానికి చెందిన మైనర్ బాలిక ఇంటి బయట ఆడుకుంటుండగా.. అదే గ్రామానికి చెందిన బాలకష్ణ (బాలరాజ్), 40 సం. లు మైనర్ బాలికతో చాక్లెట్స్ , బిస్ కిట్స్ కొనిస్తానని చెప్పి టి వి యస్ ఎక్సెల్ సూపర్ వాహణముపై ఊరు బయట నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి మైనర్ బాలికకి కల్లు తాగిపించి లైంగికదాడి చేశాడు. చీకటి పడుతున్న సమయములో గ్రామ శివాలయం వద్ద వదిలి వెళ్ళిపోయాడు. మైనర్ బాలిక తండ్రి ఆమె గురించి వెతుకగా దేవాలయం దగ్గర అపస్మారక స్థితిలో కనిపించింది. వెంటనే ఆసుపత్రికి తీసుక వెళ్ళి చికిత్స చేపించగ మరునాడు స్పహ లోకి వచ్చి జరిగిన విషయము తెలుపడముతో మైనర్ బాలిక తండ్రి పిర్యాదు మేరకు దేవన్ పల్లి పోలీసు స్టేషన్ లో కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్టు తెలిపారు. ఈ కేసును సరియగు పద్దతిలో విచారణ చేసిన అప్పటి డియస్పి వి. సురేష్, ఎస్ఐ ప్రసాద్, కోర్టు నందు పోలీసు తరపున వాదనలు వినిపించిన అదనపు ప్రాసిక్యూటర్ కె. శేషు , కోర్టు లో సాక్షులను సరియగు సమయములో ప్రవేశపెట్టిన ప్రస్తుత డియస్పి నాగేశ్వర్ రావ్, సిఐ యస్. రామన్, ప్రస్తుత ఎస్ఐ జి. రాజు , కోర్టు లైజనింగ్ ఆఫీసర్ ఎస్ఐ టి. మురళి, కోర్ట్ కానిస్టేబుల్ బాలకష్ణ , దేవిచంద్ లను అభినందించడం జరిగిందన్నారు.

స్వర్ణ పతకం సాధించిన పేరం అక్షిత

నవతెలంగాణ-కామారెడ్డి

68వ ఎస్‌జిఎఫ్ (స్కూల్ గేమ్స్ ఫేడరేషన్) ఇంటర్ స్కూల్ హైదరాబాద్ జిల్లా స్థాయి ఎయిర్ పిస్టోల్ టెన్ మీటర్స్ టోర్నమెంట్, సెలక్షన్ 2024-2025లో అండర్ 17 బాలికల ఎయిర్ పిస్టోల్ విభాగంలో కామారెడ్డి జిల్లా కేంద్రానికి చెందిన పేరం అక్షిత అబ్బిగూడలో శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ పాఠశాలలో 10వ తరగతి చదువుతుంది. ఈ విద్యార్థి గోల్డ్ మెడల్ సాధించి మొదటి స్థానంలో నిలిచింది. అక్షిత తన గెలుపుకు సహకరించిన తన వ్యక్తిగత కోచ్ నిరంజన్ జీఎఫ్‌జి రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆదివారం స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ అఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో నాంపల్లిలోని మదీనా పబ్లిక్ స్కూల్‌లో ఈనెల 21 నుంచి 23 తేదీ వరకు జరిగిన రైఫిల్ షూటింగ్ పోటీల సెలక్షన్‌లో గెలుపొందిన విజేతలకు హైదరాబాద్ రైఫిల్ షుటింగ్ ఫిజికల్ డైరెక్టర్ జోసెఫ్ మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువత షూటింగ్ విభాగంలో ఆసక్తి కనబరచాలని తద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఇందుకు కోచ్, తల్లిదండ్రుల సహకారం ఎంతో అవసరమన్నారు. కార్యక్రమంలో విజయ్ శేఖర్, అనితరెడ్డి వెంకటలక్ష్మి, కోచ్‌లు అక్బర్ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



గోల్డ్ మెడల్ అందుకున్న పేరం అక్షిత

పగిలిన పైపు.. వృథాగాపోతున్న నీరు

నవతెలంగాణ-సదాశివనగర్

పైపు పగిలి నీరు వృథాగా పోతుంది. సదాశివనగర్ మండలంలోని పద్మాజివాడి చౌరస్తాలో 44వ జాతీయ రహదారి పక్కన మిషన్ భగిరథ పైపు పగిలి నీరు రోడ్డు పక్కన ఉన్న పంట పొలాల్లోకి పోతున్నాయి. మూడు రోజులు గడుస్తున్నా. దారి మరమంతులు చేపట్టడం లేదు. పైపు ను బాగు చేయకపోవడంతో గ్రామాల్లోకి నీరు రాక తాగునీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇప్పటికైనా మిషన్ భగిరథ అధికారులు స్పందించి బాగు చేయలని కోరుతున్నారు.



పైపు పగిలి వృథాగా పోతున్న నీరు

కొత్త ఓటర్లను నమోదు చేసుకునేలా అధికారులు సహకరించాలి

నవతెలంగాణ-కామారెడ్డి

అర్హత కలిగిన కొత్త ఓటర్లను నమోదు చేసుకునే విధంగా సహకరించాలని, బూత్ స్థాయి ఏజెంట్లను నియమించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అర్హత కలిగిన కొత్త ఓటర్ల పేర్లను నమోదు చేయాలని సూచించారు. బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకునే విధంగా రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ స్థాయి ఏజెంట్లను నియమించాలని అన్నారు. వచ్చే అక్టోబర్ 29 న ఇంటిగ్రేటెడ్ డ్రాఫ్ట్ రోల్ ప్రచురించడం జరుగుతుందని, అట్టి డ్రాఫ్ట్ రోల్ లో అభ్యంతరాలు, ఆక్షేపణలు ఉన్నట్లయితే నవంబర్ 9, 10 తేదీలలో స్పెషల్ క్యాంపెయిన్ ఏర్పాటు చేయడం జరుగుతుందని, అట్టి దానిలో తెలియపరచవచ్చని, ప్రతీ బూత్ స్థాయి అధికారికి తెలియపరచి వచ్చని తెలిపారు. ఫైనల్ పబ్లికేషన్స్ జనవరి 6, 2025న ప్రచురించనున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు ఇంటింటి సర్వే కామారెడ్డిలో 97.52 శాతం, జుక్కల్‌లో 98.02 శాతం, ఎల్లారెడ్డిలో 99.24 శాతం చేయడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సరళ, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కలెక్టర్ అశిష్ సాంగ్వాన్

కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

నవతెలంగాణ-కామారెడ్డి

మాచారెడ్డి రైతు వేదికలో మాచారెడ్డి మండలానికి చెందిన 43 మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారాక్ చెక్కులను ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణరెడ్డి బుధవారం పంపిణీ చేశారు.

నాగిరెడ్డిపేట్ : నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో బుధవారం లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు. మండలంలోని బొల్లారం వదలపర్తి అక్కంపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు లక్ష 61వేయి రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు లక్ష్మణ్ ఠాగూర్, ప్రధాన కార్యదర్శి దివిటి కిష్టయ్య ,యూత్ అధ్యక్షుడు శ్రీరాం గౌడ్, మైనార్టీ అధ్యక్షుడు ఇమామ్, ఎస్సీ అధ్యక్షులు జీవరత్నం , కార్యదర్శి మసూద్ , శేఖర్, సాయ గౌడ్ . గులాం హుస్సేన్ ఖలీమ్ పాల్గొన్నారు.

లింగంపేట్ : లింగంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో బుధవారం ముఖ్యమంత్రి సహాయ నిధి కింద చెక్కులు పంపిణీ చేసినట్టు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర నారా గౌడ్ తెలిపారు. మండల కేంద్రంలోని బెస్త బాబు అనారోగ్యంతో మతి చెందగా ఆయన కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అదజేశారు. అదే విధంగా ముస్తపూర్‌లో చాకలి లక్ష్మణ్ అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రి పాలై ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకోగా.. ఎమ్మెల్యే ఆదేశాల మేరకు రూ.17500 చెక్కును అందజేశారు.



నాగిరెడ్డిపేట్: సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేస్తున్న పలువురు

రామారెడ్డి : మండలంలోని ఉప్పల్వాయి, రామారెడ్డి లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్రావు ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు బుధవారం లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జి రెడ్డి మహేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు లక్ష్మా గౌడ్, నాయకులు ప్రవీణ్ గౌడ్, బి పేట రంజిత్, నామాల రవి, బి పేట నరసింహులు, జె సి బి శేఖర్, వసంత రెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ..

మండలంలో అన్నారం రైతు వేదికలో బుధవారం కామారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు వెంకట రమణారెడ్డి కళ్యాణ లక్ష్మి చెక్కులను అందజేశారు. మద్దికుంట 5, రెడ్డిపేట్ 8, అన్నారం 4, చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో సువర్ణ, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

బీబీపేట్ : మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ స్థానిక ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి చేతుల మీదుగా 33 మంది లబ్ధిదారులకు బుధవారం చెక్కులు పంపిణీ చేశారు. గత రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణ లక్ష్మి పేదలకు ఎంతో అండగా తలపెట్టిన పథకం నేడు అక్షరాల పోయి రూ.33,03,828 లబ్ధిదారులకు చేకూరిందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని ఇట్టి రూపాయలతో పాటు తులం బంగారం తప్పకుండా అందిస్తాం అనేటువంటి హామీని నెరవేర్చాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపీడీవో బంతి పూర్ణ చంద్రోదయ కుమార్, ఎంపీఓ కృష్ణ, భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు బట్టుపల్లి రంజిత్ గౌడ్, భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు నక్క రవీందర్, బట్టుపల్లి రామగౌడ్, పిడుగు శ్రీనివాస్, పోసు శివ కుమార్, అధికారులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, ఉన్నారు.

మండలం విద్యాధికారిగా శ్రీనివాస్‌రెడ్డి



నవతెలంగాణ-డిచ్‌పల్లి

డిచ్‌పల్లి మండల విద్యాధికారిగా యానంపల్లి పీజీహెచ్‌ఎం శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. జిల్లా విద్యాశాఖ అధికారి దుర్గాప్రసాద్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు. ఇప్పటి వరకు ఇంచార్జీ మండల విద్యాశాఖ అధికారిగా ఉన్న రాజగంగారం ఆర్మూర్ ఎంఈఓగా విధులు నిర్వహించనున్నారు. బుధవారం శ్రీనివాస్‌రెడ్డి మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈఓగా బాధ్యతలను స్వీకరించారు. మండలంలో నెలకొని ఉన్న పాఠశాలల స్థితిగతులపై పరిశీలించి మంచి విద్య బోధన అందించే విధంగా తన వంతు పాత్ర పోషిస్తానని శ్రీనివాస్‌రెడ్డి వివరించారు. విద్యాధికారిగా నియమితులైన శ్రీనివాస్‌రెడ్డిని మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు మృతి

నవతెలంగాణ-డిచ్‌పల్లి

జీవితంపై విరక్తితో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు యత్నించిన యువకుడు చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి మృతిచెందాడు. ఎస్‌హెచ్ఓ మనోజ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇందల్‌వాయి మండలంలోని గౌరారం గ్రామ పంచాయతీ పరిధిలోని లింగాపూర్ గ్రామానికి చెందిన చాకలి రాము(27) పదేళ్ల క్రితం ఒక రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ఆ సమయంలో కాలు విరగడంతో కాలుకు రాడ్డు వేశారని తెలిపారు. అప్పటి నుంచి ఏ పని చేయలేని నిస్సహాయ స్థితిలో ఉండిపోయాడని వారు వివరించారు. ఈ నెల 20న జీవితంపై విరక్తి చెంది గ్రామ శివారులోని తన వ్యవసాయ పొలానికి వెళ్లి పురుగుల మందు తాగి ఆత్మ హత్యకు పాల్పడ్డాడు. గమనించిన కుటుంబీకులు హుటాహుటిన నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ మంగళవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌హెచ్ఓ మనోజ్ కుమార్ తెలిపారు.

ఎరువులను సకాలంలో అందించాలి

- జిల్లా వ్యవసాయ అధికారి వాజిద్ హుస్సేన్

నవతెలంగాణ-ఆర్మూర్



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి

రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఎరువులను సకాలంలో అందించాలని జిల్లా వ్యవసాయ అధికారి వాజీద్ హుస్సేన్ అన్నారు. మండలంలోని మంతిని గోవింద్ పెట్ చేపూర్, పెర్కిట్‌లోని సొసైటీలో ఎరువుల గోదాములలో గల పిఓఎస్ మిషిన్లలో ఉన్న ఎరువుల బస్తాలను బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఓఎస్ మిషన్లో రైతుల ఆధార్ నెంబర్ ఎంట్రీ చేసి ఎరువులను అమ్మాలని సూచించారు. కార్యక్రమంలో ఏవో హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వాగ్దేవి పాఠశాలలో దంత వైద్య శిబిరం



విద్యార్థులకు దంతపరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

నవతెలంగాణ-ఎడపల్లి

మండల కేంద్రంలోని వాగ్దేవి పాఠశాలలో ఉచిత దంత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. బోధన్ లైఫ్ కేర్ ఆసుపత్రి వైద్యుడు ఇర్ఫాన్ అలీ పాఠశాలలోని బాలబాలికలకు దంతాల శుభ్రతపై అవగాహన కల్పించారు. ఉదయం సాయంత్రం పళ్లను బ్రెష్‌తో కానీ వేప పుల్లతో శుభ్రం చేసుకోవాలని సూచించారు. ఆహారం తిన్న వెంటనే నోటితో నీళ్లను పుక్కిలించాలని ఆయన వివరించారు. సుమారు 150 మంది బాల, బాలికలకు దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అధ్యక్షుడు మనోజ్ కుమార్, ప్రతినిధులు మెర్సీ, కదం ప్రకాష్ రావు, పాఠశాల కరస్పాండెంట్, లైన్స్ క్లబ్ ఆఫ్ ఎడపల్లి మాజీ అధ్యక్షులు, కాశీనాథ్, గుప్తా, పుష్ప, గంగారెడ్డి, తదితరులు ఉన్నారు.

పెండింగ్ బిల్లు చెల్లించాలని వినతి



వినతిపత్రం అందజేస్తున్న ఏజెన్సీ కార్మికులు

నవతెలంగాణ-రెంజల్

జిల్లాలో గత సంవత్సరం అక్టోబర్ నెల పెండింగ్ బిల్లులను ప్రతి పాఠశాలలో చెల్లించినప్పటికీ మండలంలో మాత్రం చెల్లించలేదని మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మికులు బుధవారం విద్యా వనరుల కేంద్రంలో వినతి పత్రాలు సమర్పించారు. సకాలంలో బిల్లులను చెల్లించి ఆదుకోవాలని వారు కోరారు. పెరిగిన ధరలకు అనుగుణంగా అదనపు బడ్జెట్ పెంచాలని వారు డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం కింద మధ్యాహ్నం ఏజన్సీ కార్మికులకు గ్యాస్ సిలిండర్ సబ్సిడీపై అందజేయాలని వారు కోరారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షురాలు చామంతి లక్ష్మి, మండల నాయకులు సుమేధ, రాజమణి, సావిత్రి, సాయిలు, శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

బిఎల్ఓ కిట్ల పంపిణి



మాట్లాడుతున్న తహశీల్దార్ జె. మల్లయ్య

నవతెలంగాణ-పోతంగల్

తహశీల్దార్ కార్యాల యంలో బుధవారం తహశీల్దార్ జె. మల్లయ్య బిఎల్ఓ లకు ఓటరు జాబితా సవరణ గురించి ఎలక్షన్ కమిషన్ వారు అందచేసిన బిఎల్‌వో కిట్లను పంపిణీ చేశారు. హౌస్ టు హౌస్ సర్వే గురించి పలు సూచనలు చేశారు.

పసుపు పంటలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-ఏర్గట్ల



పంటను పరిశీలిస్తున్న ఉద్యానశాఖ అధికారి

వర్షాల నేపథ్యంలో పసుపు పంటకు సస్యరక్షణ చర్యలు అవసరమని ఉద్యానశాఖ అధికారి రుద్ర వినాయక్ అన్నారు. బుధవారం కమ్మర్ పల్లి వ్యవసాయ శాస్త్రవేత్త మహేంధర్‌తో కలిసి ఇటీవల కురిసిన వర్షాల వల్ల మండల పరిధిలోని,వ్యవసాయ క్షేత్రాల్లో నీటితో నిండిపోయి, తెగులు సోకిన పసుపు పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వర్షాల వల్ల పసుపు పంటలో నీరు నిలిచి ఉండడంతో, పంటలకు తాటాకు మచ్చ తెగులు, ఆకుపచ్చ పురుగు తెగులు, దుంపకుళ్ళు, దుంప ఈగ, ఆకు మాడు తెగులు సోకాయని అన్నారు. వీటి వల్ల పంటల దిగుబడి గణనీయంగా తగ్గిపోయే అవకాశం ఉందని, రైతులు వెంటనే సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని అన్నారు. కార్యక్రమంలో గుమ్మిర్యాల్ క్లస్టర్ ఏఈఓ సాయి సచిన్,రైతులు సోమా రాజారెడ్డి, బద్దం మోహన్, గడ్డం రవి, ఏలేటి రాజారెడ్డి, నోముల రాజారెడ్డి, ముక్కెర దేవన్న, చిన్న సంజీవ్, గోపిడి నవీన్ పాల్గొన్నారు.

పకడ్బందీగా రేషన్ డీలర్ల నియామక పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- సబ్ కలెక్టర్ వికాస్ మహతో

నవతెలంగాణ-బోధన్

ఈ నెల 26న నిర్వహించే రేషన్ డీలర్ల నియామక పరీక్షను పకడ్బంధిగా నిర్వహిస్తున్నట్లు బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో అన్నారు. బుధవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల నిర్వహణ నిమిత్తం అభ్యర్థుల నియామకానికి నిబంధనల ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1.30 వరకు పరీక్ష ఉంటుందని తెలిపారు.

పరీక్ష రాసే అభ్యర్థులు హాల్ టికెట్ రాని వారికి పరీక్ష కేంద్రం వద్ద హాల్ టికెట్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. స్థానిక తహసీల్దార్ నోడల్ అధికారిగా ఉంటారని, ఇన్విజిలేటర్లను నియమించడం జ రిగిందన్నారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు అరగంట ముందు పరీక్ష కేంద్రానికి రావాలని, పరీక్షకు హాజరయ్యే అభ్యర్థుల కోసం అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ద ర ఖా స్తు లు అంగీకరించబడ్డ అభ్యర్థుల కు ఇప్పటికే సమాచారం అందించామని వెల్లడించారు. డివిజన్ వ్యాప్తంగా 227 మంది దరఖాస్తులు చేసుకోగా, సక్రమంగా ఉన్న 180 దరఖాస్తులను అంగీ కారించామని తెలిపారు. అందులో వివిధ కారణాల వలన 47 దరఖాస్తులు తిరస్కరించినట్లు తెలిపారు. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన వారిలో అధిక మార్కులు వచ్చిన వారిని తదుపరి జరిగే ఇంటర్వ్యూలో 1:5 చొప్పున ఎంపిక చేస్తామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో తహసీల్దార్ విఠల్, కార్యాలయా పాలనాధికారి ఉన్నారు.



మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ వికాస్ మహతో

సబ్ కలెక్టర్‌కు సన్మానించిన జర్నలిస్టులు..

బోధన్ సబ్ కలెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వికాస్ మహతో తొలిసారిగా విలేకరులకు ఆహ్వానించి మావేశం ఏర్పాటు చేశారు. దాంతో సమావేశం అనంతరం బోధన్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానించారు. కార్యక్రమంలో అధ్యక్షులు రవికుమార్, శ్రీనివాస్, గంగులు, బలరామరాజు, సునీల్ కుమార్, లింబూరి లక్ష్మణ్, రాజులాల్, సాయిలు, జగన్, తదితరులు పాల్గొన్నారు.

గర్భిణీలు, బాలింతలు పౌష్టిక ఆహారం తీసుకోవాలి

- జిల్లా వెల్ఫేర్ ఆఫీసర్ రసూల్‌బి
- పోషణ మాసం వారోత్సవాలు

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని కెసిఆర్ ఫంక్షన్ హాల్ లో బుధవారం పోషణ్ అభియాన్ పోషణ మాసం వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డిస్ట్రిక్ వెల్ఫేర్ ఆఫీసర్, మండల ప్రత్యేక అధికారిని పిడి షేక్. రసూల్ బి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి కిషోరి బాలికలే రేపటి శక్తివంతమైన మహిళలుగా ఎదుగుతారనే ఉద్దేశంతో పోషణ మాసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం పోషకాహారం, ఆకుకూరలు, కూరగాయలు, పప్పు దినుసులు, పండ్లు ప్రతి ఒక్కరూ సరైన మోతాదులో తీసుకోవాలని తల్లులకు, గర్భిణీలకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో భాగంగా అక్షర అభ్యాసం, అన్నప్రాసన నిర్వహించారు. వంటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉమెన్ కమిషన్ మెంబర్ సూదంలక్ష్మి, ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి, ఎమ్మార్వో అద్దు శ్రీధర్, ఎంపీఓ గంగ మోహన్, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ స్రవంతి, డిస్ట్రిక్ పోషన్ కోఆర్డినేటర్ రాంబాబు, బ్లాక్ కోఆర్డినేటర్ విలాస్, సిడిపిఓ జ్యోతి, సూపర్వైజర్ రమాదేవి, ఎంపిఓ ఇందిర, గ్రామపంచాయతీ కార్యదర్శి రజనీకాంత్ రెడ్డి, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.



బాల్కొండలో..



రెంజల్‌మండలంలో..

డిచ్‌పల్లి: పోషణ మాసంలో భాగంగా బుధవారం మండలంలోని మిట్టపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్ వైజర్ మమత పాల్గొని మాట్లాడుతూ.. ఆరునెలలు నిండిన పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించామని అన్నారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం చేయడం జరిగిందని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ టి విజయ, అశా కార్యకర్తలు సూజత, తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

రెంజల్: మండలం సాటాపూర్ గ్రామంలోని మూడు అంగన్వాడి సెంటర్లలో పోషక మాస వారోత్సవాలను నిర్వహించినట్లు సూపర్వైజర్ ప్రమీల రాణి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోషకాహారంపై గర్భిణులు, బాలింతలకు అవగాహన కల్పించారు. తల్లి బిడ్డలు ఆరోగ్యంగా ఉండాలంటే ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని ఆమే సూచించారు. అనంతరం అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు బాలామృతం పంపిణీ చేశారు. చిన్నారులకు అన్న ప్రసన్న, గర్భిణీ మహిళలకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కిషోర బాలికలకు వైద్య సిబ్బందితో రక్తహీనతపై అవగాహన కల్పించారు. చిన్నారులు వయసుకు తగిన బరువు లేనట్లయితే వారికి ఆర్‌బిఎస్‌కె ద్వారా పరీక్షలు నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ సావిత్రి, ఆరోగ్య కార్యకర్తలు సరస్వతి, జమున, ఆశ వర్కర్లు గర్భిణీ బాలింత మహిళలు, పైకెపీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సమస్యల పరిష్కారానికి పొలంబాట

నవతెలంగాణ-డిచ్‌పల్లి

మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి గ్రామంలో టీజీ ఎన్‌పిడిసిఎల్ ఏఈ సాయిలు ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులు రైతు పొలం బాట కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పంట పొలాల వద్ద రైతుల భద్రతకు పలు సూచనలు సలహాలు పాటించాలని సూచించారు. రైతుల సమస్యలను తెలుసుకొని అక్కడి కక్కడే పరిష్కరించారు. రైతులు విద్యుత్‌కు సంబంధించి ఎలాంటి సమస్యలున్న నేరుగా తమను గానీ గ్రామాల్లో ఉన్న లైన్‌మేన్‌లను సంప్రదించి సమస్యను పరిష్కరించుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యల పరిష్కారానికి రైతు పొలంపాట కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో రైతులు, సిబ్బంది, ఉన్నారు.

స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయండి

- పీడీఎస్‌యూ

నవతెలంగాణ-బోధన్

ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పీడీఎస్ యూ 50 వసంతాల స్వర్ణోత్సవ సభలను జయప్రదం చేయాలని బోధన్ పట్టణంలో బుధవారం కొత్త బస్టాండ్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు విద్యార్థి సంఘ నాయకులు ప్రదర్శన పేరుతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.అనిల్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల హక్కుల కోసం, కామన్ స్కూల్ విధానం కోసం 50 ఏళ్లుగా రాజీ లేని పోరు చేస్తున్నదన్నారు. పీడీఎస్‌యు విద్యార్థుల సంక్షేమం కోసం పోరాడుతూనే, సమాజంలోని దోపిడి పీడనలకు వ్యతిరేకంగా ఉద్యమించిందన్నారు. తెలంగాణ ఉద్యమంలో అత్యంత క్రియాశీలక పాత్ర పోషించిందన్నారు. విద్యార్థి ఉద్యమాన్ని సమీక్షించుకుని, భవిష్యత్తు కర్తవ్యాలను రూపొందించుకొనడానికి ఈనెల 30న ఉస్మానియా యూనివర్సిటీలో ర్యాలీ నిర్వహించి, ఠాగూర్ ఆడిటోరియంలో స్వర్ణోత్సవ సభ నిర్వహిస్తున్నామన్నారు. సభలను విద్యార్థులు, పూర్వ విద్యార్థులు, ప్రగతిశీల శక్తులు, ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ నాయకులు బి. మల్లేష్, గంగాధర్ యాదగిరి గౌడ్, జిల్లా నాయకులు మహిపాల్, మౌనిక, అంబిక, గంగ, కిషోర్,రమేష్,రాకేష్ పాల్గొన్నారు.

ఏంఈఓగా పూసల రాములు



ఎంఈవో బాధ్యతలు స్వీకరిస్తున్న రాములు

నవతెలంగాణ-సిరికొండ

మండల విద్యా అధికారిగా బాధ్యతలు చేపట్టిన తూంపల్లి ప్రధానోపాధ్యాయుడు పూసల రాములు బుధవారం ఎంఈఓగా బాధ్యతలు స్వీకరించారు. మండలంలోని ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు ఎంఈఓని శాలువాతో సత్కరించి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. 24 సంవత్సరాలుగా ఎస్జిటిగా, ఎస్ఏగా జిహెచ్ఎంఎస్, ఎమ్ఎన్ఓగా విధులు నిర్వహించి ఎంఈఓగా బాధ్యతలు అప్పగించినందుకు ఉపాధ్యాయులు సంతోషం వ్యక్తం చేశారు ఎంఈఓ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను అన్ని విధాలుగా మెరుగు పరుస్తానని అన్నారు. ఉపాధ్యాయులకు ప్రధానోపాధ్యాయులకు ఎలాంటి సమస్యలున్న పరిష్కారం కోసం కృషి చేస్తానని అన్నారు. కార్యక్రమంలో పిఆర్‌టియుటియస్, టీపీయూఎస్, డీటీఎఫ్ ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు

పైఅధికారుల సూచనలు పాటించాలి

- పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్
- శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్ఐలను అభినందించిన సీపీ

నవతెలంగాణ-కంఠేశ్వర్



సీపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న శిక్షణ పూర్తయిన ఎస్ఐలు

ఆర్‌బి విఆర్ఆర్ హైదరాబాద్‌లో సంవత్సరం పాటు ఎస్ఐల శిక్షణ పూర్తి చేసుకొని బాసర జోన్-2 పరిధిలోని నిజామాబాద్ జిల్లాలో బుధవారం రిపోర్టు చేశారు. పోలీస్ కార్యాల యంలో నిజామాబాద్ పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ సింగెనవార్-ఐపిఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు ఇచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ కల్మేశ్వర్ మాట్లాడుతూ.. సిబ్బంది ఎల్లప్పుడు మంచి క్రమశిక్షణతో ఉండాలని, తమపై స్థాయి అధికారుల సూచనలు తప్పకుండా పాటించాలని అన్నారు. ప్రజలతో మంచి సత్సంబంధాలు కలిగి ఉండాలని, ఫిర్యాదులు వచ్చిన వెంటనే త్వరితగతిన స్పందించాలని తెలిపారు. ఎస్. శ్రీనివాస్, శ్రీ పి. రాజేశ్వర్, కె.కిరణ్ పాల్, కె. శైలెందర్, జడ్.సుస్మిత, ఎమ్.రమ, జె.సుహాసిని, ఎమ్.కళ్యాణి శిక్షణ పూర్తి చేసుకున్నారు. కార్యక్రమంలో అదనపు డిసిపి (అడ్మిన్) కోటేశ్వర రావు సిబ్బంది పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన అవయవదాతల సంఘం ప్రతినిధులు



ఎమ్మెల్యేతో మాట్లాడుతున్న సంఘం ప్రతినిధులు

నవతెలంగాణ-బోధన్

తెలంగాణ శరీర అవయవదాతల సంఘం ప్రతినిధులు ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా బుధవారం కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షురాలు డా.కాట్రగడ్డ భారతి ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి అవయవదానం, నేత్రదానం, దేహదానం గురించి తమ సంఘం 12 సంవత్సరాల నుంచి చేస్తున్న కృషిని వివరించారు. ఆంధ్రప్రదేశ్, కేరళ, కర్నాటక, తమిళనాడు ప్రభుత్వాలు అవయవదాతల అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో జరపాలని జీఓలు ఇచ్చినట్లుగా తెలంగాణ ప్రభుత్వం కూడా జీఓ ఇచ్చేలా కృషి చేయాలని కోరారు. అవయవదాతలు, దేహదాతలకు సంబంధించిన 10 అంశాల వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు భారతి తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ తూము పద్మా, శరత్‌రెడ్డి, సంఘం ఉపాధ్యక్షులు బాలగంగాధర్, శరత్ రెడ్డి, సభ్యులు మంజులావాణి పాల్గొన్నారు.

పాఠశాల స్థాయిలోనే వైకల్యాలను గుర్తించాలి

- ఐఈ జిల్లా కోఆర్డినేటర్, సీఎంఓ శ్రీనివాస్‌రావు



మాట్లాడుతున్న ఐఈ జిల్లా కోఆర్డినేటర్

నవతెలంగాణ-ఆర్మూర్

ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో విద్యార్థుల్లో ఉన్న వైకల్యాలను పరిశీలించి ప్రశస్త్ యాప్‌లో నమోదు చేసే బాధ్యత ప్రధానోపాధ్యాయులతో పాటు ఆయా తరగతి ఉపాధ్యాయులపై ఉంటుందని సమగ్ర శిక్ష సహిత విద్యావిభాగం జిల్లా కోఆర్డినేటర్. సీఎంవో పడకంటి శ్రీనివాస్‌రావు అన్నారు.. పట్టణంలోని పెర్కిట్‌లోని మోడల్ స్కూల్‌లో మండల విద్యాధికారి రాజగంగారాం ఆధ్వర్యంలో ఆర్మూర్, ఆలూర్ మండలాల ప్రధానోపాధ్యాయులకు ప్రశస్త్ యాప్ గురించి అవగాహన, శిక్షణ తరగతులను బుధవారం నిర్వహించారు. సమావేశంలో ఆలూర్ మండల విద్యాధికారి నరేందర్, పెర్కిట్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఆర్మూర్, ఆలూర్ మండలాలకు చెందిన ఉన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీఆర్పీలు సంతోష్, లత తదితరులు పాల్గొన్నారు.

సమాఖ్య కార్యవర్గ సమావేశం



మాట్లాడుతున్న డిఆర్డిఏ పిడి సాయగౌడ్

నవతెలంగాణ-బాల్కొండ

మండల కేంద్రంలోని మహిళ సమాఖ్య కార్యాలయంలో బుధవారం డివిజనల్ స్థాయి కార్యవర్గ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డిఆర్డిఏ పిడి సాయగౌడ్ హాజరయ్యారు. ఈ సమీక్ష సమావేశంలో ఎస్ఈఆర్పిలకు సంబంధించిన అన్ని కార్యక్రమాలపై, మహిళా శక్తి కార్యక్రమాలపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రవీందర్, వివిధ మండలాల డిపిఎం, ఏపీఎం,సీసీ లు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌ఓసి అందజేత

నవతెలంగాణ-బాల్కొండ

మండల పరిధిలోని కిసాన్‌నగర్ గ్రామానికి చెందిన పి.నర్సయ్య తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌లో చేరారు. ఆయనకు ఆపరేషన్ చేయాలని వైద్యులు సూచించగా ఆపరేషన్ నిమిత్తం బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్‌ను సంప్రదించగా ఆయన ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2,50,000 ఎల్ఓసిని కాంగ్రెస్ నాయకులు నర్సయ్య కుటుంబ సభ్యులకు బుధవారం అందజేశారు. ఆపద సమయంలో ఆదుకున్న ముత్యాల సునీల్‌కుమార్‌కి వారి కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.

విధుల్లో సామర్థ్యాల పెంపునకు పోలీస్ డ్యూటీ మీట్ : సీపీ కల్మేశ్వర్

నవతెలంగాణ-కంఠేశ్వర్

పోలీసుల విధినిర్వహణలో సామర్థ్యం పెంచడానికి తెలంగాణ రాష్ట్రంలో మొదటి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణలో భాగంగా బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేటలో వివిధ రంగాల్లో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల ద్వారా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ నుండి ఏసీపి వరకు పని పద్ధతులు మెరుగుపడి ఇన్వేస్టిగేషన్ స్థాయిలు పెరుగుతాయన్నాయని, పనిలో పోటీతత్వం అలవాటుపడుతుందని సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వెస్టిగేషన్ కోసం ఎంపికలో భాగంగా నేడు నిజామాబాద్ పోలీస్ కమిషనరేటులో నేరాలు జరిగినప్పుడు అట్టి నేర స్థలంలో సేకరించవలసిన నేర సమాచారం కోసం పోలీస్ క్లూస్ ఏ విధంగా సేకరించాలో ఎంపిక పరీక్షలు నిర్వహించారు. ఇందులో ఫోరన్సిక్ సైన్స్, ఫింగర్ ప్రింట్, లిఫ్టింగ్, ప్యాకింగ్, ఐఓ ఫొటో గ్రాఫి, వీడియోగ్రాఫీల కోసం ఎంపికలు నిర్వహించారు. ఎఎస్ఐ నుండి కానిస్టేబుల్ వరకు వారి అబ్జర్వేషన్ పని తీరును మెరుగుపర్చడం, పరీక్షించడం, అబ్జర్వేషన్ పరీక్ష, నిందితులను గుర్తించే పరీక్ష నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీ మీట్ కార్యాక్రమానికి పంపుతామన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నిజామాబాద్-కామారెడ్డి
గురువారం | సెప్టెంబర్ 26, 2024 | www.navatelangana.com

దాస్‌నగర్‌లో సీపీఐ(ఎం) శాఖ మహాజన సభ

నవతెలంగాణ-మాక్లూర్

మండలంలోని దాస్ నగర్‌లో సిపిఎం పార్టీ శాఖ మహాసభ బుధవారం నిర్వహించారు. శాఖ కార్యదర్శి బండారు ఎల్లయ్య జెండాను ఆవిష్కరించారు. తదనంతరం మూడు సంవత్సరాల పార్టీ కార్యక్రమాలపై చర్చించారు. శాఖకు ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండగంగాధర్ హాజరై మాట్లాడారు. పార్టీ అభివృద్ధి కొరకు అందరు పాటుపడాలని, అందరికీ రాజకీయ చైతన్యం తేవాలని, పార్టీ కార్యక్రమాలకు హాజరుకావాలని కోరారు. అనంతరం శాఖ కార్యదర్శిగా నూతనంగా బండారి ఎల్లయ్యను ఎన్నుకున్నారు.



మాట్లాడుతున్న నాయకులు

పంచాయతీ సిబ్బందికి వైద్య పరీక్షలు

నవతెలంగాణ-ఏర్గట్ల

స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని గ్రామాల్లో పనిచేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బందికి బుధవారం ఏర్గట్ల పీహెచ్‌సీ లో వైద్యులు సాధారణ వైద్య పరీక్షలు నిర్వహించినట్లు ఎంపీడీఓ వెంకటేశ్వర్లు తెలిపారు. ఇందులో భాగంగా అర్మూర్ డీఎల్పీఓ శివకృష్ణ, ఎంపీఓ శివ చరణ్, పంచాయతీ కార్యదర్శులు జాకీర్,రవి కుమార్,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పలువురు

రోడ్డు ప్రమాదాల నివారణకు పకడ్బందీ చర్యలు

- అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

నవతెలంగాణ-నిజామాబాద్‌సిటీ

రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ ఎస్.కిరణ్‌కుమార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో అదనపు కలెక్టర్ అధ్యక్షతన రోడ్డు భద్రతా జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. పోలీస్, రవాణా, ఆర్‌అండ్‌బీ, పంచాయతీ రాజ్, జాతీయ రహదారుల సంస్థ, జిల్లా వైద్యారోగ్య శాఖ, ఆర్టీసీ, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పాల్గొని రోడ్డు ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. జిల్లా మీదుగా ప్రధాన జాతీయ రహదారులు వెళ్తుండడం వల్ల తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నందున, వాటికి ఆస్కారం లేకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రదేశాలను బ్లాక్ స్పాట్లుగా పరిగణిస్తూ, ప్రమాదాలకు దారి తీస్తున్న కారణాలను గుర్తించాలన్నారు. పోలీస్, ఆర్‌అండ్‌బీ, రోడ్ ట్రాన్స్‌పోర్ట్ తదితర శాఖలు సమన్వయంతో పనిచేయాలన్నారు.



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కిరణ్‌కుమార్

ఇప్పటికే కొన్ని బ్లాక్ స్పాట్ల వద్ద చర్యలు తీసుకున్న ఫలితంగా గత జూన్ నెల నుంచి చూస్తే కొంతవరకు రోడ్డు ప్రమాదాలు తగ్గాయని అదనపు కలెక్టర్ తెలిపారు. మూల మలుపులు, కల్వర్టులు, ఎత్తుపల్లాలు, రోడ్డు నిర్మాణం సరిగా లేకపోవడం వంటి వాటిని సరి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆర్టీసీ డ్రైవర్లు సహా, ఇతర ప్రైవేట్ వాహనాల ఆపరేటర్లకు రోడ్డు భద్రతా చర్యలు విధిగా పాటించేలా నిబంధనల పట్ల స్పష్టమైన అవగాహన కల్పించేందుకు విస్తృత చర్యలు చేపట్టాలన్నారు. జిల్లా కేంద్రంతో పాటు ఇతర పట్టణాల్లోనూ ముఖ్య కూడళ్లు, ప్రధాన మార్గాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా, ప్రమాదాలు జరుగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధాన రహదారులపై ధాన్యం, మొక్కజొన్న ఆరబెడుతుండడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నందున రైతులకు అవగాహన కల్పించాలని, వారికి డ్రై ప్లాట్ ఫారంలను విరివిగా మంజూరు చేయాలని కమిటీ సభ్యులు సూచించారు. నగరంలో వాహనాల పార్కింగ్ కోసం అనువైన ప్రదేశాలను గుర్తించాల్సిన ఆవశ్యకత ఉందని సభ్యులు అభిప్రాయపడ్డారు. సమావేశంలో రెడ్ క్రాస్ ప్రతినిధి బుస్సా ఆంజనేయులు, వివిధ శాఖల అధికారులు, పాల్గొన్నారు.

మండల విద్యాధికారిగా రాజా గంగారెడ్డి

నవతెలంగాణ-భిక్కనూర్

మండల విద్యాధికారిగా రాజా గంగారెడ్డి బుధవారం పదవి బాధ్యతలు చేపట్టారు. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ నుండి పట్టణ కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న రాజా గంగారెడ్డిని మండల ఎంఈఓ గా నియమిస్తున్నట్లు ఆదేశాలు జారీ చేశారు.

రామారెడ్డి ఎంఈఓగా ఆనంద్‌రావు

నవతెలంగాణ-రామారెడ్డి

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు, ప్రతి మండలానికి వైద్యాధికారి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేయడంతో రామారెడ్డి మండల ఎంఈఓ ఉప్పల్ బాయ్ ప్రధానోపాధ్యాయులకు పని చేస్తున్న ఆనంద్ రావు ను అధికారులు నియమించారు. ఇప్పటివరకు ఎం ఈ ఓ గా పనిచేసిన యోసఫ్ బుధవారం ఆనంద్ రావు కు బాధ్యతలు అందజేశారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోగా విజయ్ కుమార్

నవతెలంగాణ-దోమకొండ

దోమకొండ మండల విద్యా కార్యాలయంలో ఇంచార్జ్ మండల విద్యాధికారిగా విజయ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రాథనోపాద్యాయులు శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.

ఓటరు జాబితాను సరిచూసుకోవాలి

నవతెలంగాణ-ఎల్లారెడ్డి

ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని ఆర్డిఓ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీ నాయకులతో బుధవారం నాడు ఆర్డీవో మన్నే ప్రభాకర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు ఏర్పాట్లు సిద్ధం చేస్తున్నామని 18 సంవత్సరాలు నిండిన వయోజనులందరూ ఓటు హక్కు కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇటీవల విడుదలైన ఓటర్ జాబితా సరిచూసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తిరుపతి, సురేందర్,బీఎస్పీ పార్టీ నాయకులు మర్లు సాయిబాబా,పద్మారావు,బిజెపి నాయకులు బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.

గాంధారిలో పోషక అభియాన్

నవతెలంగాణ-గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని నరేంద్ర నగర్ కాలనీలోని అంగన్వాడీ కేంద్రంలో పోషక అభియాన్ కార్యక్రమం నిర్వహించారు ఉత్తునూర్ ప్రభుత్వ ఆస్పత్రి డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ బాలింతలు, పిల్లలు, కిషోర బాలికలు పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. పోషణ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వైద్యులు రవీందర్,ఏ ఆన్ ఏం లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు

మంత్రివర్గంలో ముదిరాజ్‌లకు స్థానం కల్పించాలి

నవతెలంగాణ-లింగంపేట్

త్వరలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణలో ముదిరాజ్‌లకు ఒక మంత్రి పదవి ఇవ్వాలని రాష్ట్రస్థాయి కార్పొరేషన్ పదవులు ఇవ్వాలని బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ దీపా దాస్ మున్సి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్లకు వినతి పత్రం అందజేసినట్టు తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ తెలిపారు. రాజధానిలోని గాంధీభవన్లో వారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంలో ముదిరాజ్ లకు మంత్రి పదవి, ఎమ్మెల్సీలు లు, రాష్ట్ర, జిల్లా స్థాయి కార్పొరేషన్ చైర్మన్ లు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరినట్టు తెలిపారు. కార్యక్రమంలో జగన్మోహన్, లక్ష్మణ్, కనకయ్య, మహేందర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

మహిళ డిగ్రీ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ డే

నవతెలంగాణ-సదాశివనగర్

తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల కామారెడ్డి (మర్కల్) నందు ఫ్రెషర్స్ పార్టీ చాలా ఘనంగా నిర్వహించారు. డిగ్రీ ద్వితీయ , తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు ప్రథమ సంవత్సర విద్యార్థులకు ఘనంగా స్వాగతం పలికారు. విద్యార్థులందరు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో, నృత్యాలతో అలరించారు.మిస్ ఫ్రెషర్ గా రుచిత, స్టైలిష్ శ్వేత, గార్జియస్ అఖిల, మిస్ టాలెంటెడ్ గా సృజన లు ఎంపికయ్యారు. వీరందరిని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సి. శోభారాణి జ్ఞాపికతో సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమం లో వైస్ ప్రిన్సిపాల్స్ ఉదయిని, శ్రావణి, కల్చరల్ కమిటీ కో ఆర్డినేటర్ పి. సింధూర,అధ్యాపక బృందం, విద్యార్థులందరు ఉత్సాహంతో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

విద్యార్థికి సైకిల్ బహుకరణ

నవతెలంగాణ-మోర్తాడ్

మండలం సుంకేట్ పాఠశాల చెందిన విద్యార్థికి పాఠశాల హెచ్‌ఎం సైకిల్ బహుకరణ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా పదవీ బాధ్యతలు పొంది సంవత్సరం గడుస్తున్న సందర్భంగా ఏడో తరగతి విద్యార్థిని బేల్దారి ధనలక్ష్మికి సైకిల్ అందజేసినట్లు తెలిపారు. గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న వడ్డెర కాలనీ నుండి పాఠశాలకు వస్తున్న ధనలక్ష్మికి ఇబ్బంది కలుగకుండా ఉండడానికి తాను సొంత డబ్బులతో సైకిల్ కొనిచ్చినట్లు తెలిపారు. విద్యార్థికి సైకిల్ బహుకరించిన ప్రధానోపాధ్యాయుడు సంతోష్ కుమార్‌కు విద్యార్థి తల్లిదండ్రులు ధన్యవాదాలు తెలిపారు.

క్రీడా దుస్తుల పంపిణీ

నవతెలంగాణ-కమ్మర్‌పల్లి

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలకు బుధవారం దాత ఏనుగు దయానంద్ రెడ్డి దుస్తులను అందజేశారు. విద్యాలయంలోని వంద మంది విద్యార్థులకు ట్రాక్ సూట్, మార్చ్ ఫాస్ట్ దుస్తులు, బూట్లు, బెల్టులను ఆయన అందజేశారు. ఈ మేరకు బాలికల విద్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో క్రీడా దుస్తులను విద్యార్థినులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యాలయం ప్రత్యేక అధికారిని గంగమణి మాట్లాడుతూ విద్యార్థినిలకు క్రీడ దుస్తులు కావాలని అడిగిన వెంటనే స్పందించి అందించిన దాత ఏనుగు దయానంద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

నూతన ఎంఈఓగా ఆనంద్ రావ్

నవతెలంగాణ-ఏర్గట్ల

మండల నూతన ఎంఈఓగా ఆనంద్ రావ్ బుధవారం బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం గుమ్మిర్యాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ హెచ్‌ఎంగా, ఏర్గట్ల మండల నోడల్ ఆఫీసర్‌గా అదనపు బాధ్యతలను చేపడుతున్నారు. ఆనంద్‌రావ్ ఎంఈఓ గా బాధ్యతలు చేపట్టడంతో మండలంలోని ఉపాధ్యాయులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

దీన్ దయాల్‌కు నివాళ్లు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మారుతీ నగర్‌లోగల స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీ కన్స్ట్రక్షన్ దివ్యాంగుల పాఠశాలలో పండిట్ దీన్ దయాల్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నిజామాబాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ పద్మావతి హాజరయ్యారు. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయులను దార్శనీకుడని సమాజ హితం కొరకు ఆలోచించే వ్యక్తి అని అన్నారు. ప్రభుత్వం ద్వారా అమలు జరిగే కార్యక్రమాన్ని సమాజంలోని అట్టడుగు వర్గంలోని చివరి వ్యక్తి వరకు చేరాలని ఆయన ఆకాంక్షించారని తెలిపారు. దివ్యాంగులకు వృత్తి శిక్షణ ను ఇచ్చినట్లయితే వారి కాళ్ళ మీద వాళ్లు నిలబడగలుగుతారని వారికి వృత్తి శిక్షణను అందించడంలో సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. అంధ విద్యార్థులు పాటలు చాలా చక్కగా పడతారని సంగీతంలో డిప్లమా సర్టిఫికెట్స్ అందించడానికి ప్రభుత్వ సంగీత కళాశాలలో సంప్రదించాలని స్నేహ సొసైటీ కార్యదర్శి సిద్దయ్యకు సూచించారు. అదేవిధంగా వారికి ఒక మ్యూజిక్ టీచర్ ని ఏర్పాటు చేసి వారికి సంగీతంలో శిక్షణ ఇప్పించే లా చూడాలన్నారు. గౌరవ అతిథులుగా విద్యాశాఖ అసిస్టెంట్ కమిషనర్ విజయభాస్కర్, అసిస్టెంట్ సివిల్ సర్జన్ రాజశ్రీ, అసిస్టెంట్ ప్రొఫెసర్ అనుష్క, ఎం డి ఎస్ వైద్య నిపుణురాలు డాక్టర్ నికిత పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో అంధ విద్యార్థులు పాటలు పాడి అందరినీ అలరించగా మానసిక దివ్యాంగులు యోగా నృత్యంలో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా 13 మంది అంధ విద్యార్థులకు టాకింగ్ గడియారాలను అందజేశారు. కార్యక్రమంలో భాగంగా దివ్యాంగ బాలలకు వైద్య ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేసి దివ్యాంగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ ఆరోగ్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన పద్మావతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిథులుగా పాల్గొన్న ప్రతి ఒక్కరిని స్నేహ సొసైటీ ఫర్ రూరల్ రీకన్స్ట్రక్షన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మానసిక వికలాంగ పాఠశాల, అంధుల పాఠశాల దివ్యాంగులు, అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్ హయాంలో అభివృద్ధికి, విద్యా రంగానికి పెద్దపీట

- పేద విద్యార్థులకు అండగా నిలిచిన డిఎస్
- మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ-కంఠేశ్వర్

ధర్మపురి శ్రీనివాస్ హయంలోనే అభివృద్ధితోపాటు విద్యా రంగానికి పెద్ద పీట వేశారని, వేద విద్యార్థులకు అండగా ధర్మపురి శ్రీనివాస్ నిలిచారని బోధన్ ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్ రెడ్డి అన్నారు. నగరంలోని పాత కలెక్టరేట్ మైదానంలో నిజామాబాద్ స్పోర్ట్స్ ప్రమోషన్ సొసైటీ ఆధ్వర్యంలో మూడు రోజులపాటు కొనసాగిన డీఎస్ స్మారక క్రీడలు బుధవారం ముగిశాయి. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం క్రీడలను పట్టించుకోలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత క్రీడాకారులను ప్రోత్సహించడంతోపాటు స్టేడియం నిర్మాణానికి కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మరమ్మతులు పూర్తయ్యాయన్నారు. నూతన స్టేడియం నిర్మాణానికి ప్రణాళిక రూపొందిస్తున్నామన్నారు. మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ మాట్లాడారు. అనంతరం ఆటలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నగేశ్ రెడ్డి, భక్తవత్సలం, ఎన్ఎస్ యూఐ అధ్యక్షుడు వేణురాజ్, నిర్వాహకులు సాయిలు, పీఈటీల సంఘం అధ్యక్షుడు విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే పొద్దుటూరి సుదర్శన్‌రెడ్డి

వర్నిలో మహిళా డిగ్రీ కాలేజ్ ప్రారంభించాలి

నవతెలంగాణ-వర్ని

మండల కేంద్రంలో మహిళా డిగ్రీ కాలేజ్ ప్రారంభించి, పేద విద్యార్థులకు విద్యనందించాలని సీపీఎం వర్ని శాఖ మహాసభ డిమాండ్ చేసింది. వర్నిలో బుధవారం మహాసభ సందర్భంగా పార్టీ నాయకురాలు గాయత్రి పార్టీ జెండా ఆవిష్కరించారు. మూడేళ్ల కాలంలో చేసిన పోరాటాలను సమీక్ష చేశారు. వర్నిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సభ్యులు చర్చించారు. ఈ సందర్భంగా ఏరియా కార్యదర్శి నన్నేసాబ్ మాట్లాడుతూ.. మహిళా డిగ్రీ కాలేజ్ ప్రారంభిస్తున్నట్లు రెండేళ్ల క్రితం శాసనసభ స్పీకర్ హెూదాలో పోచారం శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారని గుర్తు చేశారు. వర్నిలో పేరుకే మహిళా డిగ్రీ కాలేజ్ ప్రారంభించి, పేద విద్యార్థులకు ఇబ్బంది పాలు చేయడం సరైనది కాదన్నారు. భవిష్యత్తులో మహిళా డిగ్రీ కాలేజ్ కోసం సీపీఎం పార్టీ పోరాటాలు చేస్తుందని తెలిపారు. మహాసభలో పార్టీ నూతన శాఖ కార్యదర్శిగా ఎర్ర సాయిబాబును సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ మహాసభలో పార్టీ నాయకులు సాయిబాబా, శివ, సావిత్రి, నిఖిల్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నాయకులు

ప్రజాసమస్యల పరిష్కారంకోసం కృషిచేయాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి రమేశ్‌బాబు

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని రోటరీ నగర్ రోటరీ నగర్ ఏడో డివిజన్‌లో శాఖ మహాసభ బుధవారం నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా సిపిఐ(ఎం) పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి రమేశ్‌బాబు హాజరయ్యారు.ముందుగా సీతారాం ఏచూరి చిత్ర పటానికి శాఖ కార్యదర్శి నర్సయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సభలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా ఏ రమేష్ బాబు మాట్లాడారు. శాఖను మరింత బలపేతం చేయాలని, ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారంకోసం అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని తెలిపారు. ప్రజానాట్య మండలి జిల్లా కార్యదర్శి శిర్ప లింగం పాట పాడారు. కార్యక్రమంలో పార్టీ సభ్యులు పాల్గొన్నారు. నూతన కార్యదర్శిగా నర్సయ్యను ఏకగ్రీవంగా పార్టీ సభ్యులు ఎన్నుకున్నారు.



చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- చైర్మన్ బుర్రోళ్ల అశోక్

నవతెలంగాణ - మాక్లూర్

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ప్రాథమిక వ్యవసాయ సహకర సంఘం చైర్మన్ బుర్రోల అశోక్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని సహకార సంఘం లో 85 వ మహజన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ నుండే సన్న రకాలకు ప్రభుత్వం రూ. 500ల బోనస్ ప్రకటించిందని, కావున రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని తెలిపారు. అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ వస్తుందని, రైతులు ఆందోళన చెందవద్దని అన్నారు. రైతులు గతంలో జరిగిన అక్రమాలపై ప్రశ్నల వర్షం కురిపించి అగ్రహం వ్యక్తం చేయడంతో చైర్మన్ రైతులను శాంతింపజేశారు. వారం రోజుల వ్యవధిలో విచారణ పూర్తి స్థాయికి చేరుకుంటుందని అన్నారు. త్వరలోనే రికవరి చేస్తామని తెలియజేశారు. కార్యక్రమంలో ఏఎంసి డైరెక్టర్ వెంకటేశ్వర రావు, మాజీ చైర్మన్లు, డైరెక్టర్లు, సొసైటీ కార్యదర్శి ప్రవీణ్, హెడ్ క్లర్క్ విజయ్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

యోగ ఇన్‌స్ట్రక్టర్ల నియామకాలకు సెలక్షన్స్

నవతెలంగాణ-కంఠేశ్వర్

నిజామాబాద్ జిల్లా ఆసుపత్రిలో ఆయుష్ విభాగం ఆధ్వర్యంలో హెల్త్ వెల్నెస్ సెంటర్ యోగ షెడ్‌లో ఉమ్మడి జిల్లాలలో 32 యోగా ఇన్‌స్ట్రక్టర్ల నియామకాల ప్రక్రియను తెలంగాణ ఆయుష్ శాఖ వరంగల్ రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ప్రమీల దేవి ఆధ్వర్యంలో బుధవారం యోగ ఆసనాలు వేయిస్తూ నియామకాల ప్రక్రియ నిర్వహించారు. యోగ డాక్టర్లు వచ్చినా వారితో యోగాసనాలను వేయించారు. ఒక యోగ కేంద్రానికి ఒక పురుషుడు, ఒక మహిళ చొప్పున ఇద్దరినీ సెలక్షన్ చేస్తారని జిల్లా ఆయుష్ ఇంచార్జ్ నారాయణరావు తెలిపారు. కార్యక్రమంలో నిజామాబాద్ ఆయుష్ జిల్లా ఇన్చార్జ్ నారాయణరావు, కామారెడ్డి జిల్లా ఇన్చార్జి వెంకటేశ్వర్లు, డిపిఎం వందన నిజామాబాద్, డిపిఎం కామారెడ్డి శ్రీకాంత్, యోగ వైద్యులు డాక్టర్ తిరుపతి, దేవయ్య, పురుషోత్తం,నీరజా, సంధ్య స్వాతి, రమణ కుమార్ పారామెడికల్ సిబ్బంది రమేష్ బిక్షపతి విటల్ మహేష్ పద్మ లు పాల్గొన్నారు. ఈ నియామకాలకు మొత్తం గా సుమారు 500 మంది సభ్యులు హాజరయ్యారు.

నేడు మండల అంతర్ పాఠశాలల క్రీడలు ప్రారంభం

- ప్రారంభించనున్న ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి

నవతెలంగాణ-కమ్మర్ పల్లి

మండల అంతర్ పాఠశాలల క్రీడలు మండల కేంద్రంలోని గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియంలో ఈనెల 26, 27, 28 తేదీల్లో జరగనున్నాయి. గురువారం ప్రారంభమయ్యే క్రీడలను రాష్ట్ర మాజీ, మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా ఆయన మార్చ్ ఫాస్ట్ లో పాల్గొని విద్యార్థుల నుండి గౌరవ వందన స్వీకరించనున్నారు. అనంతరం మార్చ్ ఫాస్ట్ విజేతలకు ఆయన బహుమతులు అందజేయనున్నారు. క్రీడోత్సవాల నిర్వహణ కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు క్రీడల కన్వీనర్ పసుపుల సాయన్న తెలిపారు. ఇటీవల కురిసిన వర్షాలకు గ్రీన్ ఫీల్డ్ మినీ స్టేడియానికి వెళ్లే దారిలో కొట్టుకుపోయిన మట్టి రోడ్డును బుధవారం గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మరమ్మతులు చేయించారు. భారీ వర్షాల మూలంగా ఏర్పడ్డ గుంతల్లో మొరంపోసి బ్లేడ్ ట్రాక్టర్ తో చదువును చేయించారు.

ఆరోగ్య శిబిరం పరిశీలన

నవతెలంగాణ-నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నిజామాబాదు రీజియన్‌లో నిజామాబాదు-2 డిపోను ఏ. మునిశేఖర్, ఎక్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్) హైదరాబాద్, నిజామాబాదు-1 డిపోను సందర్శించారు. డిపోలో నిర్వహిస్తున్న జీవిత భాగస్వామితో పాటు ఉద్యోగి ఆరోగ్య శిబిరాన్ని పరిశీలించారు. రీజినల్ మేనేజర్ కార్యాలయంలో డిపో వారిగా సమీక్షా సమావేశం జరిపారు. అధికారులకు రీజియన్ పరిదిలో అధిక ఆదాయం పెరిగేందుకు తగు సలహాలు, సూచనలు ఇచ్చారు.



మాట్లాడుతున్న అధికారి